**విలేఖరులు కావలెను**

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

నిరంతర వార్తా ప్రవాహం

# జనసముద్రం న్యూస్

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి:03 | సంచిక:353 | శనివారం ,జూలై 26, 2025 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00


# 'ఒక చాయ్ వాలా.. మరో చాయ్ వాలాకు':

## ప్రధానికి టీ రుచి చూపిన అఖిల్ పటేల్





- ప్రధాని నరేంద్ర మోదీ యూకే పర్యటనలో భాగంగా భారతీయ యువ వ్యాపారవేత్త స్వయంగా తయారుచేసిన టీని ఆస్వాదించారు.
- ఈ కార్యక్రమంలో బ్రిటన్ ప్రధాని కీర్ స్టార్మర్ కూడా పాల్గొన్నారు.
- చెకర్స్‌లో మోదీ, కీర్ స్టార్మర్‌తో "చాయ్ పే చర్చ" జరిగిందని, ఇది భారత్-యూకే సంబంధాలను బలపరుస్తోందని మోదీ ఎక్స్‌లో పోస్ట్ చేశారు.
- ప్రధానితో ముచ్చటించిన ఆ కుర్రాడు అఖిల్ పటేల్. ఇతను భారతీయ మూలాలున్న యువకుడు.

ప్రధాని నరేంద్ర మోదీ యూకే పర్యటన లో భాగంగా భారతీయ యువ వ్యాపారవేత్త స్వయంగా తయారుచేసిన టీని ఆస్వాదించారు. ఆయనతోపాటు.. బ్రిటన్ ప్రధాని కీవ్ స్టార్మర్ కూడా ఉన్నారు. మోదీ ఈ ఫొటోలను ఎక్స్‌లో పోస్టు చేశారు. 'చెకర్స్‌లో మోదీ, కీవ్ స్టార్మర్‌తో 'చాయ్ పే చర్చా' .. భారత్–యూకే సంబంధాలు బలపడుతున్నాయి' అని క్యాప్షన్ యాడ్ చేశారు. అయితే ప్రధానితో ముచ్చటిస్తున్న ఆ కుర్రాడు ఎవరా..? అని అందరూ ఆన్‌లైన్‌లో చర్చించుకొంటున్నారు. స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం కోసం ప్రధాని మోదీ ఇటీవల యూకేను సందర్శించారు. పేజి 2లో ▶




# సీఎం చంద్రబాబు సంచలన నిర్ణయం

**ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కీలక నిర్ణయం తీసుకున్నారు. అందులో భాగంగా కుప్పం ప్రజలకు ఆయన గుడ్ న్యూస్ చెప్పారు.**

అమరావతి, జులై 25: తన అసెంబ్లీ నియోజకవర్గం కుప్పంలో 250 బంగారు కుటుంబాలను దత్తత తీసుకుంటున్నట్లు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రకటించారు. జీరో పావర్టీ పీ4పై సమీక్షలో భాగంగా శుక్రవారం నాడు సచివాలయంలో అధికారులు, ప్రజా ప్రతినిధులతో సీఎం చంద్రబాబు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా IAmMaragadarsi క్యాప్షన్‌తో పీ4 లోగోను ఆయన ఆవిష్కరించారు.
అనంతరం సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. ఏపీలో పేదరిక నిర్మూలనకు అందరూ కలిసి రావాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటివరకు 5,74,811 బంగారు కుటుంబాలను దత్తత తీసుకున్నట్లు వివరించారు. బంగారు కుటుంబాలకు సాయం అందించాలని సీఎం చంద్రబాబు నిర్ణయించిన సంగతి తెలిసిందే. ఆ క్రమంలో పీ4 మార్గదర్శులుగా ముఖ్యమంత్రితోపాటు ఆయన కుటుంబసభ్యులు భాగస్వాములుగా మారారు. ఈ కాన్ఫరెన్స్‌కు ఎమ్మెల్యేలు, జిల్లా కలెక్టర్లు, నియోజకవర్గాల స్పెషల్ ఆఫీసర్లు హాజరయ్యారు.

## హెల్త్ రికార్డుల డిజిటలైజేషన్‌కు ఎస్తోనియా సహకారం తీసుకుంటాం

- ▶ డ్రోన్ టెక్నాలజీలో తెలంగాణ గణనీయ అభివృద్ధి సాధించిందని మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు.
- ▶ హైదరాబాద్‌లో తయారైన డ్రోన్లు 'ఆపరేషన్ సింధూర్'లో పాకిస్థాన్‌కు భారీ నష్టం కలిగించాయని చెప్పారు.



మిగతాది 2లో

# తెలంగాణ మంత్రిమండలి సమావేశం వాయిదా



హైదరాబాద్: సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన శుక్రవారం నిర్వహించాల్సిన రాష్ట్ర మంత్రిమండలి సమావేశం వాయిదా పడింది. ఏఐసీసీ సమావేశంలో పాల్గొనేందుకు మంత్రులు పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ, వాకిటి శ్రీహరి దిల్లీలోనే ఉన్నారు. వీరితో పాటు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి దిల్లీ పర్యటనలో ఉన్నారు. ఐదుగురు మంత్రులు దిల్లీలోనే ఉండటంతో క్యాబినెట్ సమావేశం వాయిదా వేయాలని సీఎం నిర్ణయించారు. ఈనెల 28న మధ్యాహ్నం 2 గంటలకు క్యాబినెట్ భేటీ నిర్వహించాలని సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు.

## కేసీఆర్ మళ్లీ సీఎం అయితేనే రాష్ట్రాభివృద్ధి: కేటీఆర్



- ▶ పెట్టుబడి సాయం: కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు పెట్టుబడి సాయాన్ని ఎకరానికి రూ.10 వేల నుండి రూ.15 వేలకు పెంచుతామని చెప్పి, రెండు సార్లు ఎగ్గొట్టిందని విమర్శించారు.
- ▶ దళితబంధు: దళితబంధు కింద రూ.10 లక్షలు ఇస్తుంటే, కాంగ్రెస్ రూ.12 లక్షలు ఇస్తామని చెప్పిందన్నారు.
- ▶ కౌలు రైతులకు సాయం: కౌలు రైతులకూ పెట్టుబడి సాయం చేస్తామని చెప్పి ఇప్పటికీ అమలు చేయలేదని ఆరోపించారు.

మిగతాది 2లో

## మిథున్‌రెడ్డికి ఇంటి భోజనం అనుమతించలేం కోర్టులో జైళ్ల శాఖ పిటిషన్



2లో

## వైకాపా ఎమ్మెల్సీ అనంతబాబుకు హైకోర్టులో ఎదురుదెబ్బ

- 2022 మే 19న కాకినాడలో సుబ్రహ్మణ్యం హత్య జరిగింది.
- డ్రైవర్‌ను హత్య చేసిన ఎమ్మెల్సీ అనంతబాబు, మృతదేహాన్ని డోర్ డెలివరీ చేసిన ఘటన అప్పట్లో సంచలనం రేపింది.
- హత్య తానే చేశానని అనంతబాబు అంగీకరించారని అప్పటి ఎస్పీ రవీంద్రనాథ్‌బాబు మీడియా సమావేశంలో వెల్లడించారు.



2లో

## హెచ్‌సీఏ ప్రధాన కార్యదర్శి దేవరాజ్ అరెస్ట్



మిగతాది 2లో

# సంపాదకీయం

## అరణ్యవాసంలోనే విప్లవప్రభాతం

విప్లవం ఏమిటి? విప్లవ సాధనకు హింస తప్పనిసరి అని విశ్వసిస్తారు. సాయుధ పోరాటంతో విప్లవాన్ని ముడిపెడతారు. విప్లవానికి తుపాకీ ప్రతీక కాదు. ఒక సమాజంలోని ప్రజలు తమ దుస్తర పరిస్థితులపై తిరుగుబాటు చేసి మౌలిక మార్పులు సాధించుకోవడమే విప్లవం. 1970ల్లో భారతీయ యువత తుపాకీని తిరుగులేని విప్లవ సాధనంగా ఆరాధించేది. కారణమేమిటి? భారతీయ ప్రజాస్వామ్యం ఆర్థిక, సామాజిక సమానత్వాన్ని సాధించకపోవడమే. పైగా కమ్యూనిస్టులు తెలంగాణ విప్లవ మార్గాన్ని విడనాడి పార్లమెంటరీ ప్రజాస్వామ్య మార్గానికి మళ్లారు. నా తరం విద్యార్థులు మార్క్సిజాన్ని, లెనిన్ విప్లవాత్మక కార్యాచరణను అభిమానించేవారు. ఈ ప్రభావాల కారణంగా ఆ నాటి విద్యార్థి లోకం దేశ రాజకీయాల పట్ల తీవ్ర అసంతృప్తితో రగిలిపోతుండేది. 1975 నాటికి మన దేశంలో విప్లవం విజయవంతమవుతుందని విప్లవ కమ్యూనిస్టు పార్టీ నాయకులు పదేపదే ఉద్ఘాటిస్తుండేవారు. అవును, వారి ప్రబోధాలు, ఉద్ఘోషలతో విప్లవం నిజంగానే తుపాకీ గొట్టం ద్వారా వస్తుందని పరిపూర్ణంగా నమ్మేవాళ్లం. మా స్వప్నాలను విప్లవ ఝంఝ ఊపివేస్తుండేది. ఖమ్మంలో విద్యార్థిగా ఉన్నప్పుడు నాకు ఒక తుపాకీని పంపారు. విప్లవోత్సాహంలో ఉన్న నా మిత్రులు కొంతమంది నడిగూడెంలోని ఒక బ్యాంకులో దోపిడీకి పాల్పడి అరెస్టయ్యారు వారి రాజకీయాలు అంతటితో ముగిశాయి. స్థానిక కాంగ్రెస్ నాయకుడు ఒకరిని హతమార్చేందుకు నా విప్లవ మిత్రులు పథకం రచించారని తెలిసి నేను వారితో విభేదించాను. విప్లవ కార్యకలాపాలకు దూరంగా ఉన్నాను. మార్క్సు సిద్ధాంతాన్ని మరింతగా అధ్యయనం చేసేందుకు నేను జవహర్‌లాల్ నెహ్రూ విశ్వవిద్యాలయంలో చేరాను. నా సహచర విద్యార్థులలో అత్యధికులు ఉన్నత, విద్యాధిక వర్గాల వారి విద్యా సంస్థగా పేరుపొందిన (ఢిల్లీలోని) సెయింట్ స్టీఫెన్స్ కళాశాల నుంచి వచ్చినవారే. సుదీర్ఘ చర్చలతో భారతదేశ సమస్యలకు నక్సలైట్ ఉద్యమం పరిష్కారం కాదనే నిర్ణయానికి మేము వచ్చాము. వర్గ సంబంధాలు, వర్గ పోరాటాలను మరింత లోతుగా అధ్యయనం చేయాలని నిర్ణయించుకున్నాం. సామాజిక ఆధిపత్యాలను, సామాన్యుల అస్తిత్వ పోరాటాల తీరుతెన్నులను మరింతగా అర్థం చేసుకునేందుకు తెలంగాణ సాయుధ పోరాటంలో ప్రజల భాగస్వామ్యాన్ని అవగాహన చేసుకోవడంపై నా దృష్టిని కేంద్రీకరించాను. బెంగాల్‌లోని నక్సల్‌బరీ గ్రామంలో ప్రారంభమైన నక్సలైట్ ఉద్యమం వెనుకబడిన ప్రాంతాలు అయిన ఇల్లందు, శ్రీకాకుళం, కరీంనగర్‌లో కొనసాగింది. తెలంగాణ సాయుధ పోరాట కాలంలో వలె భూములను పేదలకు పంపిణీ చేశారు. అయితే రైతులు పార్లమెంటరీ ప్రజాస్వామ్య రాజకీయాలలో భాగస్వాములయ్యారు. నాటి ప్రధాని ఇందిర తన మితవాద ప్రత్యర్థులను చిత్తుచేసేందుకు భూ సంస్కరణలను ప్రవేశపెట్టారు. దళితుల సంక్షేమానికి అగ్రప్రాధాన్యమిచ్చారు. అదే సామ్యవాదమని ఉధృతంగా ప్రచారం జరిగింది.

గ్రామాలలో రైతులు వాణిజ్య పంటలు సాగుచేసి ధనవంతులయ్యారు. వారి జీవనశైలి మారింది. విద్యా సదుపాయాల అభివృద్ధితో గ్రామీణ భారతంలో పార్లమెంటరీ రాజకీయాలకు ఇతోధిక ఆదరణ లభించింది. పరిశ్రమల ప్రైవేటీకరణతో కార్మిక వర్గం సైతం పార్లమెంటరీ ప్రజాస్వామ్యాన్ని ఆదరించింది. కొత్త సాంకేతికతలు, మేనేజ్‌మెంట్ పద్ధతులతో పట్టణీకరణ విస్తరించింది. మొత్తంమీద భారతీయ సమాజం పెట్టుబడిదారీ విధానాన్ని అంగీకరించింది. నగరాలు, పట్టణాలు, గ్రామాలలో ప్రజల ఆలోచనారీతులు మౌలికంగా మారిపోయాయి. ఆస్తుల ఆర్జనకు, బిడ్డల చదువులకు ప్రాధాన్యం పెరిగింది. మార్క్సిస్టులు బూర్జువా విప్లవంగా పేర్కొనే పెట్టుబడిదారీ అభివృద్ధి విధానం సువ్యవస్థితంగా సుస్థిరమయింది. ఇదిలా వుంటే నక్సలైట్లు తమ పాత విప్లవ విధానాలనే కొనసాగించారు. ఫలితంగా రైతు కూలీల మద్దతును పొందడంలో విఫలమయ్యారు. ఈ కారణంగా వారికి అరణ్యవాసం అనివార్యమయింది. అడవి బిడ్డలు అయిన ఆదివాసీల మద్దతుతో విప్లవ సాధనకు నక్సల్స్ పూనుకున్నారు. ఆదివాసీల చైతన్యశీలత తమ భూములను ఆక్రమించుకున్న మైదాన ప్రాంతాల రైతులు, వడ్డీ వ్యాపారస్తులు, అటవీశాఖ అధికారులకు వ్యతిరేకంగా సంప్రదాయ పద్ధతులలో పోరాడేందుకు పరిమితమయింది. తుపాకులతో నక్సల్స్ చేసే పోరాటాలు గిరిజనుల మన్ననలు పొందలేకపోయాయి. మైదాన ప్రాంతాల నక్సలైట్ నాయకులే అడవులలోనూ ప్రధాన నాయకులుగా కొనసాగారు. అమాయకులు అయిన ఆదివాసీలు తమ ప్రాంతాలలో జరుగుతున్న వినూత్నరీతుల పోరాటాల గురించి తమలో తాము చర్చించుకున్నారు. పోలీసులు నక్సల్స్ ఉద్యమ వివరాలను గురించి ఆదివాసీల నుంచే తెలుసుకున్నారు. నక్సలైట్ ఉద్యమం తమకు అనుకూలమైనదనే వాస్తవం సైతం ఆ అమాయక ఆదివాసీలకు తెలియదు. కొంతమంది ఆదివాసీలను ఇన్ఫార్మర్లు అనే అభియోగంతో నక్సలైట్లు కాల్చివేయడం జరిగింది. అదే సమయంలో నక్సల్స్ సానుభూతిపరులు అనే మిషతో అమాయక అడవి బిడ్డలను పోలీసులు నానా విధాలుగా హింసించడం, వేధించడం జరిగింది.

నక్సలైట్ ఉద్యమం పరిపూర్ణ ప్రజా ఉద్యమంగా పరిణమించలేదు. తుపాకీ పట్టిన యువజనులు, రాజ్య వ్యవస్థ భద్రతా బలగాల మధ్య సాయుధ పోరాటంగా మారిపోయింది. నక్సలైట్ ఉద్యమాన్ని శాంతిభద్రతల సమస్యగా ప్రభుత్వం పరిగణించింది. పట్టణాలు, నగరాలలో నక్సల్ ఉద్యమానికి మద్దతునిస్తున్నవారు విప్లవ భావనను ప్రచారం చేస్తూ యువజనులను ఆ ఉద్యమంలో చేరేందుకు ప్రోత్సహించారు. ఇటువంటి రాజకీయ వాతావరణం నుంచి ప్రభవించిందే పౌర హక్కుల ఉద్యమం. పలువురు బుద్ధిజీవులు నక్సలైట్ మేధావులుగా పేరు పొందారు. పట్టణాలు, నగరాలలోని నక్సల్స్ మద్దతుదారులు మార్క్స్, లెనిన్ గురించి మాట్లాడటం మినహా ఎలాంటి విప్లవ సిద్ధాంతాన్ని అభివృద్ధిపరచలేదు.

ప్రపంచ చరిత్రలోనే ఒక మహోన్నత స్ఫూర్తిదాయక జాతీయోద్యమం నుంచి స్వతంత్ర భారతదేశం ప్రభవించింది. సార్వత్రిక వయోజన ఓటుహక్కు పునాదిగా ప్రజాస్వామ్య వ్యవస్థను అభివృద్ధిపరచుకున్నది. రైతులు, రైతు కూలీలు, దళితులు, ఆదివాసులు, వెనుకబడిన కులాలవారు క్రమేణా ఈ ప్రజాస్వామ్య స్రవంతిలో సంలీనమయ్యారు. దళితులు, గిరిజనులు, బీసీలకు సామాజిక న్యాయాన్ని సమకూర్చేందుకు రాజ్యాంగబద్ధమైన భరోసాలు కల్పించారు. నక్సలైట్లు సాధన చేస్తున్న విప్లవం రాజ్య వ్యవస్థపై భారీ ఎత్తున ప్రజల తిరుగుబాటుగా రూపుదాల్చలేదు. నక్సలైట్ ఉద్యమాలు యాభై సంవత్సరాలుగా ఎన్నికల ప్రజాస్వామ్యాన్ని గానీ, పార్లమెంటరీ ప్రజాస్వామ్య రాజకీయ వ్యవస్థను గానీ ప్రభావితం చేయలేకపోయాయి. అయితే తమ సైద్ధాంతిక విశ్వాసాలకుగాను ఎంతో మంది నక్సలైట్లు ప్రాణాలు కోల్పోయారు. ప్రజాస్వామ్య పాలనా వ్యవస్థలు సామ్యవాద సమాజాల నిర్మాణానికి ఆస్కారం కల్పిస్తాయా? సంశయాస్పదమే. ప్రపంచవ్యాప్తంగా ప్రజాస్వామ్య దేశాలు అన్నీ మితవాద విధానాల వైపు మొగ్గుతున్నాయి. ఆర్థిక వ్యవస్థలను కార్పొరేటీకరణ చేస్తున్నాయి. ఇది ఘనీభవించిన యథార్థం. నక్సలైట్లు తమ ఆయుధాలతో రాజ్యానికి లొంగిపోయి పునరావాసం పొందడానికి ప్రయత్నించాలి. లొంగిపోయిన నక్సల్స్‌కు సౌకర్యవంతమైన పునరావాసం కల్పిస్తామనే హామీతో వారిని పార్లమెంటరీ ప్రజాస్వామిక మార్గం వైపు మళ్లించేందుకు ప్రభుత్వం చొరవ తీసుకోవాలి

## భారత్ అత్యంత అప్రమత్తంగా ఉండాలి: సీడీఎస్ అనిల్ చౌహాన్




భారత్ 365 రోజులూ, 24 గంటలూ అత్యంత అప్రమత్తంగా ఉండాలని సీడీఎస్ అనిల్ చౌహాన్ హెచ్చరించారు. ఆయుధాలు, ఇతర పరిజ్ఞానం గురించి మిలిటరీ పూర్తిగా అప్‌డేట్ అయి ఉండాలని అభిప్రాయపడ్డారు. యుద్ధాల గతి మారిపోతోందని సీడీఎస్ వెల్లడించారు. భవిష్యత్తులో దళాల్లో ఇన్ఫో-టెక్‌తో పాటు స్కాలర్ వారియర్స్ కలగలిసి ఉంటాయన్నారు. ఆపరేషన్ సిందూర్ ఇంకా కొనసాగుతోందని గుర్తు చేశారు. సుబ్రతోపార్క్‌లో జరిగిన డిఫెన్స్ సెమినార్‌లో ఆయన ప్రసంగించారు.

యుద్ధాల్లో రన్నరప్‌లు ఉండరని సీడీఎస్ గుర్తు చేశారు. అందుకే సైన్యాలు అప్రమత్తంగా ఉంటూ.. ఏ క్షణమైనా ఆపరేషన్లు చేపట్టేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. దీనికి ఆపరేషన్ సిందూర్‌నే ఆయన ఉదాహరణగా చూపారు. భారత మిలిటరీకి భవిష్యత్తులో ఇన్ఫర్మేషన్ వారియర్స్, టెక్నాలజీ వారియర్స్, స్కాలర్ వారియర్స్ అవసరం చాలా ఉందని చెప్పారు. మారుతున్న పరిణామాల ఆధారంగా.. భవిష్యత్తు సైనికులు ఈ మూడు నైపుణ్యాల కలబోతగా ఉంటారని పేర్కొన్నారు. సైనిక దళాల్లో జరుగుతున్న మార్పుల మూడో విప్లవం కీలక దశలో మనం ఉన్నట్లు వెల్లడించారు. దానిని తాను కన్వర్జెన్సీ యుద్ధంగా అభివర్ణిస్తానన్నారు. ఇది కైనటిక్, నాన్-కైనటిక్ మిశ్రమంగా ఉంటుందన్నారు.ఏప్రిల్ 22న పహల్గాం ఉగ్రదాడి తర్వాత భారత్.. పాకిస్థాన్‌లోని ఉగ్ర స్థావరాలే లక్ష్యంగా ఆపరేషన్ సిందూర్ చేపట్టింది. ఈ క్రమంలో రావల్పిండి, పీవోకే సహా పలు ప్రాంతాల్లోని టెర్రర్ క్యాంప్‌లను ధ్వంసం చేసింది. ఈ క్రమంలో పాకిస్థాన్‌కు చెందిన ఆరుకుపైగా వైమానిక స్థావరాలు కూడా ధ్వంసం అయ్యాయి. కొన్ని చోట్ల రెండు నెలలు దాటినా వాటి మరమ్మతులు ఇప్పటికీ పూర్తికాలేదు.

## టేకాఫ్ అయిన 18 నిమిషాలకే.. ఎయిరిండియా విమానంలో సాంకేతిక లోపం




గగనతలంలో ఉండగా ఎయిరిండియా విమానంలో సాంకేతిక లోపం తలెత్తింది. జైపూర్ నుంచి ముంబయి వెళ్తున్న విమానం టేకాఫ్ అయిన 18 నిమిషాలకే సాంకేతిక సమస్య తలెత్తినట్లు గుర్తించిన పైలట్లు దాన్ని వెనక్కి మళ్లించారు. దాంతో అది బయల్దేరినచోటే ల్యాండ్ కావాల్సి వచ్చిందని విమానాశ్రయ వర్గాలు వెల్లడించాయి. అయితే విమానంలో ఎంతమంది ప్రయాణికులు ఉన్నారన్న విషయం ఇంకా తెలియరాలేదు.

ఇటీవలి కాలంలో ఎయిరిండియా విమానాలు తరచూ వార్తల్లో నిలుస్తోన్న సంగతి తెలిసిందే. దీంతో ప్రయాణికులు భద్రత విషయంలో ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల 188 మంది ప్రయాణికులు, సిబ్బందితో ఉన్న ఎయిరిండియా విమానం లో సాంకేతిక సమస్య తలెత్తినట్లు అధికారులు పేర్కొన్నారు. మరో ఘటనలో బుధవారం హాంకాంగ్ నుంచి ఢిల్లీ విమానాశ్రయానికి వచ్చిన ఎయిరిండియా విమానం 315 ల్యాండింగ్ అయిన కాసేపటికే పవర్ యూనిట్‌లో మంటలు చెలరేగాయి. అప్రమత్తమైన సిబ్బంది ప్రయాణికులను వెంటనే కిందకు దించేయడంతో పెను ప్రమాదం తప్పింది.

## అటవీశాఖ అధికారి ఇంట్లో బంగారం, గుట్టలు గుట్టలుగా నోట్ల కట్టలు



ఇటీవల ఒడిశాకు చెందిన ఓ అటవీ శాఖ అధికారి, ఆయన కుటుంబసభ్యుల పేరిట 115 ప్లాట్లు రిజిస్టరై ఉండటం తీవ్ర చర్చనీయాంశమైన సంగతి తెలిసిందే. దానిని మర్చిపోక ముందే ఇదే తరహా ఘటన మరొకటి అదే రాష్ట్రంలో బయటపడింది. శుక్రవారం ఉదయం రామచంద్ర నేపక్ అనే అటవీశాఖ అధికారి ఇంట్లో సోదాలు నిర్వహించిన విజిలెన్స్ అధికారులు భారీగా నగదుతోపాటు బంగారం స్వాధీనం చేసుకున్నారు. ఇప్పటి వరకు 16 బంగారు నాణేలు (ఒక్కొక్కటి 10 గ్రా), రూ.1.44 కోట్ల నగదు గుర్తించినట్లు వెల్లడించారు. సోదాలు ఇంకా కొనసాగుతున్నాయి.

రామచంద్ర గతంలో జైపుర్ ఫారెస్ట్ రేంజ్ అధికారిగా విధులు నిర్వర్తించే వారు. ఆదాయానికి మించి ఆస్తులు కలిగి ఉన్నారన్న ఆరోపణల నేపథ్యంలో.. ఒడిశా, జైపుర్‌లో ఆరు చోట్ల ఏక కాలంలో విజిలెన్స్ అధికారులు సోదాలు నిర్వహించారు. జైపుర్‌లో అతడు నివాసం ఉన్న అపార్ట్‌మెంట్‌లో గుట్టలు గుట్టలుగా నగదు బయటపడుతుండటంతో.. లెక్కించేందుకు ప్రత్యేకంగా కరెన్సీ కౌంటింగ్ మెషీన్‌ను తీసుకెళ్లాల్సి వచ్చింది. ఆయన నివాసంతోపాటు, ఆయన పని చేసిన కార్యాలయం, అత్తవారిల్లు, భువనేశ్వర్‌లోని ఆయన సోదరుడి ఇంట్లోనూ సోదాలు ఇంకా కొనసాగుతున్నట్లు అధికారులు వెల్లడించారు.నాలుగు రోజుల క్రితం డివిజనల్ ఫారెస్ట్ ఆఫీసర్‌గా పని చేస్తున్న నిత్యానంద నాయక్ అనే అధికారి ఇంట్లో విజిలెన్స్ అధికారులు సోదాలు నిర్వహించగా.. 115 ప్లాట్లు ఉన్నట్లు తేలిన సంగతి తెలిసిందే. నాయక్ పేరుతో 53 ప్లాట్లు, ఆయన భార్య పేరుపై 42, ఇద్దరు కుమారులపై 16, కుమార్తె పేరు మీద మరో నాలుగు ప్లాట్లు రిజిస్టర్ అయినట్లు గుర్తించారు. తాజాగా ఒడిశాకు చెందిన మరో అధికారి ఇంట్లో ఇంత భారీ మొత్తంలో డబ్బు, బంగారం బయటపడటం మరోసారి చర్చనీయాంశమైంది.

## కేసీఆర్ మళ్లీ సీఎం అయితేనే రాష్ట్రాభివృద్ధి: కేటీఆర్

మొదటి పేజీ తరువాయి

కామారెడ్డి: కేసీఆర్ మళ్లీ సీఎం అయితేనే రాష్ట్రాభివృద్ధి జరుగుతుందని భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. కామారెడ్డి జిల్లా లింగంపేటలో నిర్వహించిన 'ఆత్మగౌరవ గర్జన' సభకు ఆయన హాజరై మాట్లాడారు. అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగం ఆధారంగానే రాష్ట్రాన్ని తెచ్చుకున్నామన్నారు. కరోనా సమయంలోనూ తమ ప్రభుత్వం ఏ పథకాలు ఆపలేదని చెప్పారు. స్థానిక సంస్థ ఎన్నికల్లో ఓటుతో కాంగ్రెస్ నేతలకు బుద్ధి చెప్పాలని కేటీఆర్ పిలుపునిచ్చారు."పెట్టుబడి సాయం ఎకరానికి రూ.10వేలు ఇస్తే.. కాంగ్రెస్ రూ.15వేలు ఇస్తామని చెప్పింది. దళితబంధు కింద రూ.10లక్షలు ఇస్తుంటే.. కాంగ్రెస్ రూ.12లక్షలు ఇస్తామంది. రెండు సార్లు రైతులకు పెట్టుబడి సాయాన్ని ఎగ్గొట్టింది.

## హెల్త్ రికార్డుల డిజిటలైజేషన్‌కు ఎస్తోనియా సహకారం తీసుకుంటాం

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్: డ్రోన్ టెక్నాలజీలో తెలంగాణ గణనీయ అభివృద్ధి సాధించిందని మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు. హైదరాబాద్‌లో తయారైన డ్రోన్లు 'ఆపరేషన్ సిందూర్'లో పాకిస్థాన్‌కు భారీ నష్టం కలిగించాయని చెప్పారు. ఎస్తోనియా దేశ రాయబారి మ్యారియే లూప్ ఆధ్వర్యంలో ఆ దేశ వాణిజ్య ప్రతినిధుల బృందంతో సచివాలయంలో మంత్రి భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ-గవర్నెన్స్, హెల్త్ రికార్డుల డిజిటలైజేషన్‌లో ప్రపంచంలోనే అద్భుత ప్రగతి సాధించిన ఎస్తోనియా సహకారం తీసుకుంటామన్నారు. వాణిజ్యం, ఏఐ సాంకేతికత, సైబర్ సెక్యూరిటీలో కూడా కలిసి పనిచేయాలని ఆ దేశ ప్రతినిధుల బృందాన్ని మంత్రి కోరారు.

ఫుడ్ ప్రాసెసింగ్, బ్రాండెడ్ మద్యం ఉత్పత్తి రంగాల్లో తెలంగాణ ముందంజలో ఉందని.. తమతో కలిసి పనిచేసే విషయాన్ని పరిశీలించాలని మంత్రి సూచించారు. సెప్టెంబరులో తమ దేశం సందర్శించాలని శ్రీధర్‌బాబును ఎస్తోనియా రాయబారి మ్యారియే లూప్ కోరారు. తమ అధికారుల బృందం వచ్చి.. విద్య, ఈ-గవర్నెన్స్, ఏఐ, రోబోటిక్స్‌లో పరస్పరం సహకారంపై చర్చిస్తుందని మంత్రి తెలిపారు. సమావేశంలో ఐటీ, పరిశ్రమల శాఖ ప్రత్యేక సీఎస్ సంజయ్ కుమార్, మీ సేవ కమిషనర్ రవికిరణ్, పరిశ్రమల శాఖ కమిషనర్ నిఖిల్ చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

## హెచ్‌సీఏ ప్రధాన కార్యదర్శి దేవరాజ్ అరెస్ట్

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్: హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సీఏ)లో జరిగిన అక్రమాల కేసులో ఆ సంస్థ ప్రధాన కార్యదర్శి దేవరాజ్ అరెస్టయ్యారు. పుణెలో సీఐడీ పోలీసులు ఆయన్ను అరెస్ట్ చేశారు. ఈ కేసులో దేవరాజ్ ఏ2గా ఉన్నారు. దీంతో ఈ కేసులో అరెస్టుల సంఖ్య ఆరుకు చేరింది. ఇప్పటికే హెచ్‌సీఏ అధ్యక్షుడు జగన్మోహన్‌రావును పోలీసులు అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే.

## మిథున్‌రెడ్డికి ఇంటి భోజనం అనుమతించలేం

మొదటి పేజీ తరువాయి

విజయవాడ: మద్యం కుంభకోణం కేసులో అరెస్టయిన వైకాపా ఎంపీ మిథున్‌రెడ్డి కి కల్పించే సౌకర్యాలపై జైళ్ల శాఖ.. ఏసీబీ కోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. జైలులో ఆయనకు ఇంటి భోజనం అనుమతించలేమని.. అటెండర్ సౌకర్యం కల్పించలేమని జైళ్ల శాఖ పేర్కొంది. దీనిపై కౌంటర్ దాఖలు చేయాలని మిథున్‌రెడ్డిని కోర్టు ఆదేశించింది. అనంతరం తదుపరి విచారణను ఈనెల 29కి వాయిదా వేసింది. మిథున్‌రెడ్డి ప్రస్తుతం రాజమహేంద్రవరం జైలులో ఉన్నారు.

## వైకాపా ఎమ్మెల్సీ అనంతబాబుకు హైకోర్టులో ఎదురుదెబ్బ

మొదటి పేజీ తరువాయి

అమరావతి: వైకాపా ఎమ్మెల్సీ అనంతబాబుకు ఏపీ హైకోర్టు లో ఎదురుదెబ్బ తగిలింది. దళిత యువకుడు, మాజీ డ్రైవర్ సుబ్రహ్మణ్యాన్ని హతమార్చి డోర్ డెలివరీ చేసిన కేసులో రాజమహేంద్రవరం ఎస్సీ, ఎస్టీ కోర్టు ఇచ్చిన తీర్పుపై స్టే ఇచ్చేందుకు ఉన్నత న్యాయస్థానం నిరాకరించింది. ఈ కేసులో తదుపరి విచారణ కొనసాగించవచ్చని స్పష్టం చేసింది.

2022 మే 19న కాకినాడలో సుబ్రహ్మణ్యం హత్య జరిగింది. డ్రైవర్‌ను హతమార్చిన ఎమ్మెల్సీ అనంతబాబు.. మృతదేహాన్ని డోర్ డెలివరీ చేసిన ఘటన సంచలనం రేపిన సంగతి తెలిసిందే. హత్య తానే చేశానని అనంతబాబు అంగీకరించారని మీడియా సమావేశంలో అప్పటి ఎస్పీ రవీంద్రనాథ్‌బాబు వెల్లడించారు. అనంతబాబును రాజమహేంద్రవరం కేంద్ర కారాగారానికి రిమాండ్‌కు పంపారు. తర్వాత మధ్యంతర బెయిల్‌పై విడుదలయ్యారు. తమకు న్యాయం చేయాలని.. ఈ హత్య కేసుపై సీబీఐ విచారణ జరిపి, అనంతబాబుపై చర్యలు తీసుకోవాలని బాధిత కుటుంబం కోరింది. కేసు విషయంలో న్యాయం చేస్తామని, నిందితులను శిక్షిస్తామని ఎన్నికల సమయంలో కూటమి ప్రభుత్వం చెప్పినట్లుగానే మృతుడి తల్లి ఫిర్యాదుపై తదుపరి చర్యలు తీసుకున్నారు. కేసు సమగ్ర దర్యాప్తునకు అనుమతి కోరుతూ ఇటీవల ప్రత్యేక దర్యాప్తు బృందం రాజమహేంద్రవరంలోని ఎస్సీ, ఎస్టీ కోర్టును కోరగా.. న్యాయస్థానం అనుమతి ఇచ్చింది. 90 రోజుల్లో సప్లిమెంటరీ ఛార్జ్‌షీట్ దాఖలు చేయాలని ఆదేశాలు జారీ చేసింది. ఆ ఆదేశాలను సవాల్ చేస్తూ అనంతబాబు హైకోర్టును ఆశ్రయించగా ఆయనకు చుక్కెదురైంది.

## వరంగల్ ఎయిర్‌పోర్టు.. భూసేకరణకు నిధులు విడుదల

వరంగల్: వరంగల్‌లోని మామునూరు ఎయిర్‌పోర్టు నిర్మాణం పనుల్లో మరో కీలక ముందడుగు పడింది. ఎయిర్‌పోర్టు భూసేకరణకు రాష్ట్ర ప్రభుత్వం నిధులు విడుదల చేసింది. రూ.205 కోట్లు విడుదల చేస్తున్నట్లు ఉత్తర్వులు జారీ అయ్యాయి.మామునూరు వద్ద కొత్త బ్రౌన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్టు నిర్మాణానికి కేంద్ర పౌరవిమానయానశాఖ మంత్రి కె.రామ్మోహన్‌నాయుడు మార్చి నెలలో పచ్చజెండా ఊపారు. ఈ విమానాశ్రయానికి అన్ని అనుమతులు ఇస్తూ.. ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ (ఏఏఐ) నిర్మాణం ప్రారంభించడానికి వీలుగా సంబంధిత దస్త్రంపై సంతకం చేశారు. మరో 253 ఎకరాల భూమిని రాష్ట్ర ప్రభుత్వం సేకరించి ఇస్తే కొత్త విమానాశ్రయ నిర్మాణం మొదలుపెడతామని కేంద్రమంత్రి ప్రకటించారు. ఈ నేపథ్యంలోనే భూసేకరణ కోసం ప్రభుత్వం తాజాగా నిధులు విడుదల చేసింది.

# భారీ వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- కాంగ్రెస్ పార్టీ పట్టణ మాజీ అధ్యక్షుడు మహ్మద్ ఖుతుబోద్దీన్ పాషా



**కోరుట్ల నియోజకవర్గం: ప్రతినిధి జూలై 26 (జన సముద్రం)మెట్ పల్లి :** ప్రస్తుతం కురుస్తున్న భారీ వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ప్రమాదాలకు గురి కాకుండా అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ మెట్ పల్లి పట్టణ మాజీ అధ్యక్షుడు మహ్మద్ ఖుతుబోద్దీన్ పాషా కోరారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ వచ్చే వారం రోజులపాటు భారీ వర్షాలు కురువనున్నట్లు వాతావరణ శాఖ అధికారులు పేర్కొంటున్నారని, అందువల్ల ప్రజలు భారీ వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. భారీ వర్షాలు కురుస్తున్న సమయంలో ప్రజలు బయటకు వెళ్లకుండా ఇంట్లోనే జాగ్రత్తగా ఉండాలని, అత్యవసరమైతే తప్పితే బయటకు వెళ్ళకూడదని కోరారు. వరద ప్రవాహం ఉన్న వంతెనలు, కల్వర్ట్, రహదారులపై నుండి ప్రజలు దాటవద్దని, శిథిల వ్యవస్థలో ఉన్న ఇండ్లలో నివాసం ఉండద్దని, తడిగా ఉన్న కరెంట్ పోల్స్, ట్రాన్సఫర్స్ తాకవద్దని, శివారు ప్రాంతాల్లో చేపల వేటకు ఎవరు వెళ్ళొద్దని సూచించారు. అదే విధంగా రైతులు కరెంటు బావుల దగ్గరికి వెళ్లేటప్పుడు జాగ్రత్తలు పాటించాలని, వరద నీరు వెళ్లే నాలాలు, మ్యాన్ హెూల్స్ సమీపంలోకి వెళ్లకుండా జాగ్రత్తగా ఉండాలని కోరారు. విద్యుత్ స్తంభాలు, చెట్లు విరిగిపడే ప్రమాదాలు గతంలో చూశామని, కావున ప్రతీ ఒక్కరూ వ్యక్తిగత జాగ్రత్తలు తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. వర్షాలు, వరదల వల్ల సహాయక చర్యలు చేపట్టేందుకు స్థానిక అధికారులు సిద్ధంగా ఉన్నారని, కానీ అన్నిటి కన్నా ముఖ్యంగా ఎవరికివారు వ్యక్తిగత జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. అత్యవసరమైతే, ఏదైనా సంఘటన జరిగితే స్థానిక అధికారులకు సమాచారం అందించి సహాయక చర్యలు పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు అబ్దుల్ హఫీజ్ షాహిద్ హుస్సేన్ రసూల్ తదితరులు పాల్గొన్నారు

# ROFR టైటిల్స్ కల్గి ఉన్న ముస్మి రైతులభూములను సాగు చేసుకోనివ్వాలి. నేడు 25/07/2025న కొత్తగూడ లో నిర్వహించిన గిరిజన దర్బార్ (గ్రీవెన్స్)లో ఐటీడీఏ పి ఓ కు తుడుందెబ్బ వినతి



**జన సముద్రం న్యూస్ (జూలై 26 2025)** మహబూబాబాద్ జిల్లాకొత్తగూడ మండలం ముస్మి గ్రామానికి చెందిన 12 మంది ఆదివాసీ గిరిజన న రైతులకు ఉండబడిన పోడుభూములకు ప్రభుత్వం ROFR టైటిల్స్ కల్పించగా పారెస్ట్ అధికారులు,ఆ టైటిల్స్ చెల్లవంటూ, బుకాయిస్తూ భూములు సాగు చేసుకోనివ్వకుండా అడ్డుపడుతూ రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్నారు. సాక్షాత్తు ఐటీడీఏ పి ఓ,డియఫ్ఓ కలెక్టర్ల సంతకాలు అట్టి టైటిల్స్ లో ఉన్నా కానీ భూమి మాది మేము ఇవ్వలేము అంటూ అక్రమ కేసులు పెట్టి రైతులను జైలుపాలు చేశారని తక్షనమే ఆ యొక్క తప్పుడు కేసులను రద్దు చేసి ఆయా హక్కు పత్రాలు కల్గి ఉన్న ఆదివాసీ గిరిజన రైతులకు న్యాయం చేయాలనీ,ఈ భూముల విషయమై పేసా గ్రామ సభ ను కూడా నిర్వహణ చేయగా పేసా గ్రామ సభకు పారెస్ట్ అధికారులు ఎగణామం పెట్టి తప్పించుకున్నారని గ్రామ సభకు వచ్చి ఉంటే నిజాలు తెల్సేవని ఈ విషయం లో తుడుందెబ్బ ఆధ్వర్యంలో రైతుల పక్షాన పి ఓ ఐటీడీఏ కు కొత్తగూడ లో జరిగిన గిరిజనదర్బార్ లో వినతి పత్రం ఇవ్వగా రైతులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారని తుడుందెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఆగబోయిన రవి,తెలిపారు కార్యక్రమం లో ఐలబోయిన పద్మ,సుశీల,నరేష్ కాంతారావు,గట్టి రమేష్ తదితరులు పాల్గొన్నారు

# షాదీఖానా నిర్మాణం మూనాళ్ళ ముచ్చటే..

- మధ్యలోనే నిలిచిన నిర్మాణం..
- నిరాశలో ముస్లిం మైనారిటీలు





**కోరుట్ల నియోజకవర్గం: ప్రతినిధి జూలై 26 (జన సముద్రం) :** మెట్ పల్లి పట్టణంలో షాదీఖానా నిర్మాణం కలగానే మిగిలింది. నిర్మాణం పనులు నిలిచిపోయి సంవత్సరన్నర గడుస్తున్న పాలకులు పట్టించుకోవడం లేదు. నిర్మాణం పూర్తయితే పేద, మధ్యతరగతి ముస్లిం లకు ఉపయోగకరంగా ఉంటుందని భావించిన వారికి నిరాశ ఎదురైంది నిలచిన నిర్మాణ పనులు ఎప్పుడూ ప్రారంభం అవుతాయో అని ముస్లిం మైనార్టీ ప్రజలు వేయి కళ్ళతో ఎదురు చూస్తున్నారు. 2005 ఏప్రిల్ 17న అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి నగరబాటలో భాగంగా మెట్ పల్లి పట్టణంలో పర్యటించారు. ఆ సమయంలో స్థానిక మైనార్టీ నాయకులు కలిసి షాదీఖానాకు స్థలం, నిధులు మంజూరుచేయాలని కోరారు. ఇందుకు ఆయన వెంటనే మైనార్టీ సంక్షేమశాఖ నుంచి రూ. 10 లక్షల నిధులను మంజూరు చేశారు. స్థలం ఎంపిక చేయడంతో. అప్పటి రాష్ట్ర ప్రభుత్వం మరో రూ. 60 లక్షలు మంజూరు చేసింది. 2006లో అప్పటి ఎమ్మెల్యే కొమిరెడ్డి రాములు భూమి పూజ సైతం చేశారు. 2022 ఏప్రిల్ 1 వ తేదీన కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు మరోమారు అభివృద్ధి పనులకు భూమిపూజ చేశారు. ఎదురుచూపులతో నత్తనడకన పనులు ప్రారంభమయ్యాయి. చుట్టూ గోడల వరకు నిర్మాణం చేసి నిధులు మంజూరు కావడం లేదని కాంట్రాక్టర్ చేతులెత్తివేయడం తో షాది ఖానా నిర్మాణ పనులు మధ్యలోనే నిలిచాయి. మెట్ పల్లి పట్టణంలో అత్యధిక సంఖ్యలో ముస్లింలు ఉన్నారు. ఇందులో ఎక్కువగా పేద కుటుంబాలే ఉన్నాయి. షాదీఖానాతో ఈ కుటుంబాలకు ఎంతో ప్రయోజనం కలుగుతోంది. దీనిని దృష్టిలో పెట్టుకొని ప్రతి ఎన్నికల్లో వారిని ఆకట్టుకోవడానికి షాదీఖానా నిర్మాణానికి అవసరమైన నిధులు మంజూరు చేయిస్తామని నేతలు హామీ ఇస్తున్నారు. కానీ గెలిచిన అనంతరం దానిని పట్టించుకోవడం లేదనే విమర్శలున్నాయి. అలాగే ముస్లిం పెద్దలు సైతం పలుమార్లు ముఖ్యమైన ప్రజాప్రతినిధులను కలిసి నిర్మాణ పనులు ప్రారంభించాలని విజ్ఞప్తి చేసినప్పటికీ ప్రయోజనం లేకుండా పోయింది. పలు సందర్భాల్లో కొబ్బరికాయ కొట్టి, శంకుస్థాపనలు చేసి నిర్మాణ పనులు చేపట్టిన అర్థాంతరంగా నిర్మాణ పనులు నిలిచిపోవడంతో ముస్లిం మైనార్టీల నుండి సర్వత్ర విమర్శలు వ్యక్తం అవుతున్నాయి.

### ముస్లిం మైనార్టీలకు నిరాశలి

ఎన్నో ఏళ్లుగా షాదీఖానా నిర్మాణం కోసం మెట్ పల్లి పట్టణ ముస్లిం మైనార్టీ ప్రజలు వేయి కళ్ళతో ఎదురు చూస్తున్నారు. ఎంతోమంది పేద ప్రజలు తమ ఇళ్లలో జరిగే వివాహ వేడుకలను జరుపుకోవడానికి ఆర్థికంగా అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. షాదీఖానా నిర్మాణం పూర్తయితే తక్కువ ఖర్చులో వివాహ వేడుకలను జరుపుకోవాలని భావిస్తున్న ముస్లిం మైనార్టీ ప్రజలకు నిరాశే ఎదురవుతోంది. ఎన్నో ఏళ్లుగా షాదీఖానా నిర్మాణం పూర్తవుతుందని ఆశ పడినప్పటికీ పాలకుల నిర్లక్ష్యం కారణంగా నిర్మాణ పనులు ముందుకు సాగడం లేదు. నిర్మాణ పనులు నిలిచిపోయి సంవత్సన్నర కాలం గడిచినప్పటికీ నేటికీ ఎలాంటి పనులు ప్రారంభం కాలేదు. ఇప్పటికైనా ప్రభుత్వం అధికార పార్టీ నేతలు చొరవ చూపి సాధికార నిర్మాణ పనులు పూర్తయ్యే విధంగా చర్యలు చేపట్టాలని ముస్లిం మైనార్టీ ప్రజలు కోరుతున్నారు.

# తెలంగాణ ఆధ్యాత్మికంగా తలమానికాలైన యాదగిరిగుట్ట మరియు కీసర గుట్ట పుణ్యక్షేత్రాల వరకు మెట్రో రైలు సౌకర్యాన్ని పొడిగించాలి

- మేడ్చల్ నియోజకవర్గ కంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి ఏనుగు సుదర్శన్ రెడ్డి



**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (జులై.26) జనసముద్రం న్యూస్ ఘట్కేసర్:-** తెలంగాణ ఆధ్యాత్మిక కేంద్రం యాదగిరి గుట్ట మరియు హైదరాబాద్ పరిసర ప్రాంతంలోని ప్రముఖ శైవ క్షేత్రం కీసర రామలింగేశ్వర ఆలయం వరకు మెట్రో రైలు సౌకర్యాన్ని కల్పించే విధంగా కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రిని ఆమోదం చేయాలని మల్కాజ్ గిరి ఎంపి ఈటెల రాజేందర్ ని పార్లమెంటులో కలిసి వినతి పత్రం అందజేసిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మరియు మేడ్చల్ నియోజకవర్గ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి ఏనుగు సుదర్శన్ రెడ్డి. శుక్రవారం ఉదయం ఢిల్లీలో పార్లమెంటు సమావేశాలలో పాల్గొంటున్న మల్కాజ్ గిరి ఎంపి ఈటెల రాజేందర్ ని కలిసి ఆయన ఇచ్చిన వినతిపత్రంలో తెలంగాణ ఆవిర్భావం తర్వాత యాదగిరిగుట్ట పుణ్య క్షేత్రంతో పాటు చుట్టుపక్కల ప్రాంతాల్లో వివిధ పుణ్య క్షేత్రాలకు భక్తుల సంఖ్య పెరుగుతుందని,అదే విధంగా గొప్ప చారిత్రక ప్రాశస్త్యం కలిగి ఉన్న కీసర గుట్ట వరకు మెట్రో రైలు ను విస్తరించడం వల్ల ఆయా ప్రాంతాలకు ప్రయాణించే లక్షలాది ప్రజలకు ఉపయోగకరంగా ఉంటుందని రాష్ట్ర మంత్రిగా ప్రస్తుతం పార్లమెంటు సభ్యులుగా తమరికి ఉన్న అనుభవంతో ఈ విషయాన్ని కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి కి అంగీకారం తెలిపే విధంగా ప్రయత్నం చేయాలని విన్నవించారు.

# తిరుమల ల్యాబ్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న టిజెయు జిల్లా అధ్యక్షుడు షానూర్ బాబా



**యాదాద్రి భువనగిరి జిల్లా (జులై.26) జనసముద్రం న్యూస్** ఆత్మకూరు మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన తిరుమల ల్యాబ్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ బాబా. అనంతరం ల్యాబ్ ఇంచార్జ్ అవిశెట్టి మధుకు శుభాకాంక్షలు తెలిపారు. వారితోపాటు టిజెయు మండల అధ్యక్షులు గడ్డం నాగరాజు,జిల్లా ఉపాధ్యక్షులు గుర్రం మల్లేష్,జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు సుమలత,మండల ఉపాధ్యక్షులు షేక్ అజీజ్ తదితరులు పాల్గొన్నారు.

# బోరెవెల్ పనులను పరిశీలించిన కార్పొరేటర్ శ్రవణ్



**మల్కాజిగిరి జన సముద్రం న్యూస్ ప్రతినిధి మహేష్ జూలై 26** మల్కాజిగిరి కార్పొరేటర్ శ్రవణ్ మారుతి నగర్ లో బోరెవెల్ పనులను పరిశీలించడం జరిగింది, ఈ సందర్భంగా పలువురు కాలనీ వాసులు మారుతి నగర్ లో బోరెవెల్ మరమ్మత్తులతో పాటు అనేక అభివృద్ధి కార్యక్రమాలు చెప్పట్టిన మల్కాజ్గిరి కార్పొరేటర్ శ్రవణ్ కు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. ......సఫిలగూడ బేబీ పాండ్ వద్ద నూతన బోర్లు సఫిలగూడ బేబీ పాండ్ లో ప్రతీ ఏడాది జరిగే వినాయక మరియు బతుకమ్మ నిమర్జన కార్యక్రమాలు మురికి నీరు కాకుండా మంచి నీటి లో జరగాలి అనే ఉద్దేశంతో నూతన బోరెవెల్ పనులకు దాదాపు 10 లక్షల రూపాయలతో 2 బోర్స్, పైప్ లైన్ అధికారులతో కలిసి స్థల పరిశీలన చెయ్యడం జరిగింది... ఇప్పటి వరకు ట్యాంకర్ల ద్వారా బోర్ల ద్వారా పని చేస్తున్నారు. డబ్బు ఆదా మరియు పని తొందరగా జరగనున్నాయి. త్వరగా పనులు పూర్తి చేస్తామని అధికారులు హామీ ఇచ్చారు.

# ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- బిఆర్ఎస్ నాయకులు జడల యశిల్ గౌడ్



**యాదాద్రి భువనగిరి జిల్లా (జులై.26) జనసముద్రం న్యూస్ భువనగిరి:-** రాష్ట్ర వ్యాప్తంగా కురుస్తున్న వర్షాలతో రైతులు,విద్యార్థులు,ప్రజలు అప్రమత్తంగా ఉండాలని బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు,ఆర్ ఎస్ కె ఫౌండేషన్ అధినేత జడల యశిల్ గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు చెరువులు,వాగులు,నాళాలు,డ్రైనేజీలు పొంగిపొర్లె ప్రమాదం ఉందని,అలాగే ఈదురు గాలులు వలన చెట్లు,విద్యుత్ స్తంభాలు,విద్యుత్ తీగలు,పట్ల జాగ్రత్త ఉండాలని,శిథిలావస్థలో ఉన్న గృహాలలో ఉంటున్న వారు అప్రమత్తంగా ఉండాలని,లోతట్టు ప్రాంతాలకు దూరంగా ఉంటూ,జాగ్రత్తలు పాటించాలని విజ్ఞప్తి చేశారు. ప్రజా ప్రతినిధులు,అధికారులు,నాయకులు ప్రజలకు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉంటూ సమస్యలను పరిష్కరించాలని కోరారు.

# శ్రావణ శుక్రవారం సందర్భంగా మహాశక్తి దేవాలయానికి భక్తుల రద్దీ

- ఘనంగా జరిగిన సామూహిక కుంకుమ పూజలు



**జనసముద్రం న్యూస్ జూలై 26 కరీంనగర్** శ్రావణమాసం తొలి శుక్రవారం సందర్భంగా కరీంనగర్ చైతన్యపురి ప్రాంతంలో వెలసిన మహిమాన్విత శ్రీ మహాశక్తి దేవాలయంలో భక్తుల సందడి నెలకొంది. విసిరిన అశేష సంఖ్యలో భక్తులు అమ్మవార్ల దర్శనార్థం తరలివచ్చారు. ఆలయ ప్రాంగణం జనసంద్రం లా మారింది. ఈ సందర్భంగా మహిళా భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి, అమ్మవార్లకు ఓడి బియ్యం సమర్పించారు. సాయంత్రం వేళ నిర్వహించిన సామూహిక కుంకుమార్చన పూజలు ఎంతో భక్తిశ్రద్ధలతో కన్నుల పండుగగా జరిగాయి. శ్రావణ శుక్రవారం లక్ష్మీదేవికి ప్రీతికరమైన రోజు కావడం, ఈ రోజు అమ్మవార్లకు పూజించడం వల్ల ఐశ్వర్యం, సౌభాగ్యం సిద్ధిస్తాయని భక్తుల విశ్వాసం. దేవాలయంలోని ముగ్గురు శక్తి స్వరూపిణులైన అమ్మవార్లను పూజించడంతో కుటుంబానికి సుఖసంతోషాలు చేకూరుతాయని భక్తులు నమ్మకం వ్యక్తం చేస్తున్నారు. ప్రతి శ్రావణ శుక్రవారం ఉదయం అభిషేక పూజలు, సాయంత్రం సామూహిక కుంకుమ పూజలు నిర్వహించనున్నట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు.

# బనకచర్ల పై బిఆర్ఎస్వి రాష్ట్ర స్థాయి అవగాహన సదస్సు



**యాదాద్రి భువనగిరి జిల్లా (జులై.26) జనసముద్రం న్యూస్ బీబీనగర్:-** నేడు ఉదయం 10 గంటలకు ఉప్పల్ నియోజకవర్గంలోని మల్లాపూర్ వివిఎస్ఆర్ గార్డెన్స్ లో బిఆర్ఎస్వి విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో జరగబోయే ఈ సదస్సును బిఆర్ఎస్వి రాష్ట్ర కమిటీ సభ్యులు,ప్రతి నియోజకవర్గ ముఖ్య నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయగలరని బిఆర్ఎస్వి భువనగిరి నియోజకవర్గం ఉపాధ్యక్షులు ఎండి.మున్నా కోరారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి సత్తా చాటాలి.

- మాజి జాతియా బిసి కమీషన్ సభ్యులు ఆచారి

జన సముద్రం ప్రతినిధి పి శ్రీనివాస్.

శుక్రవారం భారతీయా జనతా పార్టీ మండల.రూరల్ .అధ్యక్షులు కర్నటి విక్రమ్ రెడ్డి ఎర్రవోలు శ్రీనివాస్ ఆధ్వర్యంలో. "స్థానిక సంస్థల ఎన్నికల కార్యశాల" నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి.పాల్గోన్నారు వారు మాట్లాడుతూ.. రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి గ్రామంలో బిజెపి జెండా ఎగరవేయడమే లక్ష్యంగా ప్రతి ఒక్క కార్యకర్త పనిచేయాలి. ప్రధాని నరేంద్ర మోదీ



నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం గ్రామాల అభివృద్ధి మాత్రమే కాదు, గ్రామీణ ప్రాంత ప్రజలకు సంక్షేమ పథకాలను అందిస్తోంది. బిజెపి ప్రభుత్వం అందిస్తున్న ప్రజా సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలి. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో మున్సిపాలిటీ కౌన్సిలర్స్, వార్డు సభ్యుల, సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటీసీ నుండి, జిల్లా పరిషత్ చైర్మన్ వరకు బిజెపి కైవసం చేసుకోవాలి. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ కండె హరిప్రసాద్, అసెంబ్లీ కో కన్వీనర్ గోరటి నర్సింహ, జిల్లా కౌన్సిల్ మెంబర్స్ .చెక్కల లక్ష్మణ్, సింగం సీనయ్య. బీజేవైఎం కో కన్వీనర్ నేనావత్ రవి రాథోడ్, సోషల్ మీడియా కన్వీనర్ పద్మ ప్రశాంత్, మున్సిపాలిటీ కౌన్సిలర్ శ్రీశైలం యాదవ్, కృష్ణ యాదవ్, చెన్నకేశవులు, జిల్లా బిసి మోర్చా నాయకుడు విష్ణు చారి, మేడిగడ్డ మాజీ సర్పంచ్ అమర్ సింగ్, మాజీ ఎంపీటీసీ సింగంపల్లి శ్రీను, భగవాన్ రెడ్డి, జాంతుక జనయ్య, లండన్ చంద్రయ్య, శ్రీనివాసు, లక్ష్మణ్ రావు, తదితరులు పాల్గొన్నారు..

# ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మన జీవితంలో ముఖ్య భాగం కాబోతుంది. ఎమ్మెల్సీ పింగళి శ్రీపాల్ రెడ్డి.

( జనసముద్రం న్యూస్ ప్రతినిధి జాకీర్ హుస్సేన్ )

జాతీయ సెమినార్ కు డాక్టర్ సామ రవీందర్ రెడ్డి ఎకానమీ ద ఇంపాక్ట్ అఫ్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అండ్ గ్లోబల్ మార్కెట్స్ అనే అంశంపై జాతీయ సదస్సు. ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ పింగళి శ్రీపాల్ రెడ్డి. హనుమకొండలోని పింగళి ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ఎకనామిక్స్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో ప్రిన్సిపాల్ డా.చంద్రమౌళి అధ్యక్షతన డిజిటల్ ఎకానమీ ద ఇంపాక్ట్ అఫ్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అండ్ గ్లోబల్ మార్కెట్స్ అనే అంశంపై ప్రారంభమైన జాతీయ సదస్సు. ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ పింగళి శ్రీపాల్ రెడ్డి. హనుమకొండలోని పింగళి మహిళా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రారంభమైన జాతీయ సెమినార్ కు షాద్నగర్ కు చెందిన డాక్టర్ సామ రవీందర్ రెడ్డి పరిశోధన పత్రం ఎంపిక . దేశంలోని వివిధ రాష్ట్రాల కు చెందిన పరిశోధకులు పత్రాలను దక్షిణాఫ్రికా నుంచి విదేశీ పరిశోధన అంశాలతో ఈరోజు, రేపు జరిగే జాతీయ సెమినార్. జాతీయ సెమినార్ లో దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి ,విదేశాల నుంచి పరిశోధకులు సమర్పించిన పత్రాలను సమర్పిస్తారు. అందులో




భాగంగా షాద్నగర్ కు చెందిన డాక్టర్ సామ రవీందర్ రెడ్డి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అండ్ ఇట్స్ సోషల్ ఎకనామిక్ ఇంపాక్ట్ ఆన్ ద ఫ్యూచర్ వర్క్ అనే పరిశోధన పత్రం కూడా ఎంపికైంది. జాతీయ సదస్సు పరంబుచ్చవంలో ఎమ్మెల్సీ పింగళి శ్రీ పాల్ రెడ్డి మాట్లాడుతూ డిగ్రీ కళాశాల స్థాయిలలో ఇలాంటి జాతీయ సెమినార్ పెట్టడం విద్యార్థులకు వారి యొక్క మేధో సంపత్తికి ప్రోత్సాహం ఇచ్చినట్టు అవుతుందని, మనిషి జీవితంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ చాలా ముఖ్యంగా భాగం అయిపోతుందని దీనిపట్ల ప్రమాదంగా ఉండాలని దీన్ని మంచికి వాడుకుంటే భవిష్యత్ బాగుంటుందని పేర్కొన్నాడు. కళాశాల ప్రిన్సిపల్ డా,చంద్రమౌళి మాట్లాడుతూ ప్రస్తుత తరానికి కంప్యూటర్లు ఎంత




ముఖ్యమైనవో రాబోయే తరానికి ఏఐ కూడా అలాగే మారుతుందని దానివల్ల డిజిటలీకరణ ఎక్కువవుతుందని పేర్కొన్నాడు. కార్యక్రమంలో జాతీయ సెమినార్ కు సంబంధించిన సావనీర్ ను విడుదల చేయడం జరిగింది. డాక్టర్ సామ రవీందర్ రెడ్డి తన పరిశోధన పత్రం ఐన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా వ్యవసాయ రంగంలో , పరిశ్రమంగంలో, సేవ రంగంలో ఉద్యోగాలలో హెచ్చుతగ్గులు అయ్యే అవకాశం ఉందని ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కు అలవాటు కాకపోతే ఉద్యోగాలు కోల్పోస్తుందని పేర్కొన్నారు. జాతీయ సదస్సు ప్రారంభోత్సవ కార్యక్రమంలో ప్రొఫెసర్ కృష్ణారెడ్డి, డాక్టర్ పద్మ వివిధ రాష్ట్రాల పరిశోధకులు కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# బాబును ఇవ్వమంటూ బెదిరింపు

- హుస్నాబాద్‌లో అనుమానాస్పద ప్రలోభం కలకలం
- బిక్షాటన చేస్తున్న మహిళకు గుర్తు తెలియని వ్యక్తుల బెదిరింపు%'
- ప్రయాణికుల అప్రమత్తతతో తప్పిన ప్రమాదం

జనసముద్రం న్యూస్ జూలై 26 హుస్నాబాద్

సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో చిన్న బాబుతో కలిసి బిక్షాటన చేస్తున్న ఓ మహిళకు గుర్తు తెలియని వ్యక్తులు రూ.500 ఇవ్వబోతూ బాబును తమకు అప్పగించమని ప్రలోభం చూపిన ఘటన స్థానికంగా కలకలం రేపుతోంది.



తెలంగాణ కాంప్లెక్స్ సమీపంలో బిక్షాటన చేస్తున్న మహిళ వద్దకు కొందరు వచ్చి, "ఈ బాబును మాకు ఇవ్వండి%'%500 రూపాయలు ఇస్తాం" అంటూ అనుమానాస్పదంగా ప్రవర్తించారు. దీనితో ఆమె భయభ్రాంతులకు లోనై చిన్న బాబుతో కలిసి బస్ స్టాండ్‌కు పరుగెత్తింది. బస్సు టెర్మినల్ వద్ద ఏడుస్తున్న ఆమెను గమనించిన ప్రయాణికులు వెంటనే బస్ స్టాండ్ సెక్యూరిటీ గార్డు వెంకటేష్‌కు సమాచారం ఇచ్చారు. సిబ్బంది తక్షణమే స్పందించి ఆమె నుంచి వివరాలు సేకరించగా, తరిగొప్పుల గ్రామానికి చెందిన కోమల అనే మహిళగా గుర్తించారు. అనంతరం పోలీసులు రంగంలోకి దిగి హుస్నాబాద్ బస్ స్టాండ్‌లో నుండి వయా తరిగొప్పుల మీదుగా జనగాం వెళ్తున్న బస్సులో ఆమెను చిన్న బాబుతో కలిసి ఎక్కించి, ఆ గ్రామానికి వెళ్తున్న ప్రయాణికుల జాగ్రత్తతో పంపించారు. మహిళా సురక్షితంగా తమ గ్రామానికి చేరుకునే వరకు హుస్నాబాద్ ఎస్సై లక్ష్మారెడ్డి స్వయంగా పరిస్థితిని సమీక్షించారు. ఈ ఘటనపై పోలీసు అధికారులు ప్రాథమిక విచారణ ప్రారంభించారు. గుర్తు తెలియని వ్యక్తుల ఉద్దేశ్యాలపై అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. పిల్లల ను లక్ష్యంగా చేసుకున్న నూతన మాఫియా ప్రయత్నమా? అనేది ఇప్పుడు హుస్నాబాద్‌లో చర్చనీయాంశంగా మారింది.

# పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే కుంభం

యాదాద్రి భువనగిరి జిల్లా (జులై.26) జనసముద్రం న్యూస్



వలిగొండ మండలంలోని వివిధ గ్రామాలలో పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసిన భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి.వలిగొండ మండలం పొద్దుటూరు గ్రామంలో ఎంజీఎన్ఆర్ఇజిఎస్ నిధులు 20 లక్షల రూపాయలతో సిసి రోడ్లు ప్రారంబించి సిఆర్ఆర్ ఎస్ సి పి 15లక్షల రూపాయలతో,ఎస్డిఎఫ్ 19.25లక్షల రూపాయలతో,డిఎంఎఫ్టి 8లక్షల రూపాయలతో,ఆర్డబ్ల్యూఎస్ 3.10 లక్షల రూపాయలతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు.వలిగొండ మండలం ఏదుళ్లగూడెం గ్రామంలో ఎంజీఎన్ఆర్ఇజిఎస్ నిధులు 15 లక్షల రూపాయలతో సిసి రోడ్డు ప్రారంబించి,ఎస్డిఎఫ్ నిధులు 5 లక్షల రూపాయలతో డ్రెయిన్,9.5 లక్షల రూపాయలతో స్మశానవాటిక ప్రహరీ గోడకు శంకుస్థాపన చేసారు.మాందాపురం గ్రామంలో 15లక్షల రూపాయలతో ఎంజీఎన్ఆర్ఇజిఎస్ నిధులతో సిసి రోడ్డు,ఎస్డిఎఫ్,ఎస్సీ సిఆర్ఆర్



నిధులతో పలు అభివృద్ధి శంకుస్థాపన చేసారు.వలిగొండ మార్కెట్ యార్డులో 1కోటి 14లక్షల రూపాయలతో మార్కెట్ యార్డులో షెడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.వలిగొండ మార్కెట్ యార్డులో 18లక్షల రూపాయల విలువ చేసే 48 సీఎంఆర్ఎఫ్ చెక్కులు లబ్దిదారులకు పంపిణీ చేసిన భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ నూతి రమేష్,జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి మరియు మాజీ ప్రజా ప్రతినిధులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షాలతో అట్టడుగున కళకళలాడుతున్న రాయికల్ జలపాతం

- పర్యాటకులను ఆకర్షిస్తున్న ప్రకృతి అందాలు

జనసముద్రం న్యూస్ జూలై 26 కరీంనగర్ జిల్లా

కరీంనగర్ జిల్లాలో గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో నదులు, వాగులు పొంగిపొర్లుతున్నాయి. దీంతో రాయికల్ మండలంలోని ప్రముఖ రాయికల్ జలపాతానికి భారీగా వరదనీరు చేరింది. వర్షపు ప్రభావంతో జలపాతం పూర్తిస్థాయిలో ప్రవాహంతో కదిలిపోతూ మంత్రముగ్ధులను చేస్తోంది. ఈ దృశ్యం చూసేందుకు పర్యాటకులు పెద్ద ఎత్తున రాయికల్ జలపాతాన్ని దర్శించేందుకు తరలివస్తున్నారు. కుటుంబ సమేతంగా వచ్చి సెల్ఫీలు, వీడియోలు తీసుకుంటూ కనువిందు దృశ్యాన్ని ఆస్వాదిస్తున్నారు. అయితే, జలపాతానికి చేరే ప్రాంతంలో అధికారులు పర్యటకుల భద్రతపై ప్రత్యేక చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

## చేపల వేటకు వెళ్లి గల్లంతైన వ్యక్తి మృతదేహం లభ్యం

జన సముద్రం న్యూస్ కొత్తగూడ( జులై 26 2025 )



మహబుబాబాద్ జిల్లా కొత్తగూడ మండలం సమీపంలోని వాగు లో చేపల వేటకు వెళ్లిన నరేష్ మృతదేహం 48 గంటల తర్వాత పంట పొలాల్లో లభ్యం రెండు రోజులుగా వెతుకుతున్న స్థానికులతో పాటు రెవెన్యూ, పోలీస్ అధికారులు ఎట్టకేలకు రాళ్ళ తెట్టే వాగు సమీపంలోని పొలాల్లో మృతదేహం లభ్యం కావడంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు రెవెన్యూ పంచాయతీరాజ్ పోలీస్ శాఖలు మరియు గ్రామంలోని యువకులు శ్రమించి కురుస్తున్న భారీ వర్షాన్ని లెక్కచేయకుండా మృతదేహాన్ని వెతికి బయటికి తీసి పోస్టుమార్టం నిమిత్తం పంపించారు తాహశీల్దార్ కే రాజు ఎంపీడీఓ రోజారాణి ఇన్చార్జ్ ఎస్సై రవికుమార్ ల పర్యవేక్షణలో ఆయా శాఖల సిబ్బంది పాల్గొన్నారు

## స్వర్ణకర సంఘం వ్యాపారులతో మాట్లాడిన డిఎస్పి ఏ రాములు.






( జనసముద్రం న్యూస్ ప్రతినిధి జాకీర్ హుస్సేన్ )

జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణ స్వర్ణకర సంఘం, వ్యాపారులతో, మెట్పల్లి డిఎస్పి ఏ. రాములు. సి ఐ కోరుట్ల సురేష్ బాబు. ఎస్పి చిరంజీవి, అవగాహణ సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది, దానిలో భాగంగా సూర్యాపేట జ్యువలరీ షాపులో జరిగినటువంటి దొంగతనాలు గురించి, మరియు మన కోరుట్ల పట్టణంలో ఉన్న జ్యువలరీ షాపు వాళ్ళు, తీసుకోవాల్సిన, జాగ్రత్తలు, సలహాలు సూచనలను తెలియజేశారు, ముఖ్యంగా సెక్యూరిటీ బాగుంటేనే వాళ్ళ వ్యాపారం అంతా బాగుంటుందని, దానికి ప్రతి ఒకరు సహకరించాలని తెలియజేశారు.

## నోటి మాట ముఖ్యమంత్రి సిద్ధముంటే ముఖ్యమంత్రులు బీసీలకు ఇవ్వండి ఎం పీ.

( జనసముద్రం న్యూస్ జాకీర్ హుస్సేన్ )



మీ లెక్కల ప్రకారం బీసీ లు 56% ఉంటే తెలంగాణ రాష్ట్రం లో 10మంత్రి పదవులు ఇవ్వాలి,బీసీ ని ముఖ్యమంత్రి చేయాలి. 10% శాతం లేని అగ్రకులాల కి 6 మంత్రి పదవులు ఎట్లా ఇస్తావ్ రేవంత్ అన్నా స్థానిక సంస్థల, సర్పంచ్ ఎన్నీకలలో ఎదో బీసీ లకి ఎదో చేస్తా అనడం కాదు. ముందు ముఖ్యమంత్రి పదవి బీసీ కి , 10మంది మంత్రులని బీసీ లని చేయి ఇపుడు ని చేతుల్లో ఉన్న పని కదా అనీ దొంగ మాటలు, ప్రజలని మోసం చేయడమే మీకు తెలిసిన పాలనా. 65 సంవత్సరాలు పరిపాలించిన ఒక్క బీసీ ప్రధానిని చేయలేని నీచ చరిత్ర కాంగ్రెస్ ది 65 యేండ్లు మీరే కదా పరిపాలించింది బీసీ బిల్లు ఎందుకు తీసుకురాలేదు అన్నీ కుట్ర పనులే తప్పే ప్రజల సంక్షేమం, అభివృద్ధి మాత్రం లేదు.

## చటన్ పల్లి ఫ్లై ఓవర్ బ్రిడ్జ్ పనులను స్థానిక నాయకులతో కలిసి ఆర్ ఆర్ బి అధికారులు స్థల పరిశీలన.

( జనసముద్రం న్యూస్ ప్రతినిధి జాకీర్ హుస్సేన్ )



రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ మున్సిపల్ చటన్ పల్లి ఫ్లే ఓవర్ నిర్మాణ లను వై ఆకారంలో 184 కోట్ల రూపాయలతో నిర్మిస్తున్న స్థానిక నాయకులు ఆర్ఆర్ బి అధికారులు కొలతలను సుచించారు, సందర్భంగా 24 మీటర్ల రైల్వే అనుమతులు రావాలని పేర్కొన్నారు త్వరలో అనుమతి రాగానే పనులను ప్రారంభిస్తామని తెలిపారు కార్యక్రమంలో ఆర్ ఆర్ బి ఏఈ రవీందర్, సందీప్ కుమార్ కాంట్రాక్టర్ టి వి రావు,పట్టణ అధ్యక్షుడు కొంకళ్ళ చెన్నయ్య, సీనియర్ నాయకులు అగ్గనూర్ బస్వ%శీ%, చెంది తిరుపతి రెడ్డి, మాజీ కౌన్సిలర్ రాజేందర్ రెడ్డి, శ్రీనివాస్, రవి కుమార్,నీరటి వాసు, సందీప్ రెడ్డి, ఖదీర్, ముబారక్ అలీ ఖాన్, శేఖర్,రవితేజ,రమేష్, రాజుల యదయ్య,మన్నే రవి ముదిరాజ్, తదితరులు పాల్గొన్నారు

## ఉప్పల్ మహాంకాళి అమ్మవారి బోనాల సందర్భంగా పరమేశ్వర్ రెడ్డికి ఆహ్వానం

మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (జులై.26) జనసముద్రం న్యూస్



ఉప్పల్ మహాంకాళి అమ్మవారి బోనాల సందర్భంగా ఉప్పల్ మహంకాళి దేవాలయానికి ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందముల పరమేశ్వర్ రెడ్డిని ఆలయ కమిటీ తరపున ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఛైర్మన్ తెల్కల మోహన్ రెడ్డి,కార్యనిర్వాహక అధికారి వీరేశం,సభ్యులు రాఘవేందర్ గుప్తా,గుమిడెల్లి కృష్ణ,మేనంపల్లి అండలు,అలుగుల అనిల్ కుమార్,గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# మంత్రి పి.ఏ రమణా రావు పై బి ఆర్ ఎస్ నాయకుల పిర్యాదు





**జనసముద్రం రామకృష్ణాపూర్ జూలై 25**
చెన్నూర్ నియోజకవర్గంలో దళిత నాయకులపై అసత్య ఆరోపణలు చేస్తూ,బురద జల్లే ప్రయత్నం చేస్తున్న దళిత మంత్రి వివేక్ వెంకటస్వామి పి.ఏ రమణా రావుపై వెంటనే కేసు నమోదు చెయ్యాలని డాక్టర్ రాజా రమేష్ డిమాండ్ చేశారు.ఈసందర్భంగా రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్ లో వారు మాట్లాడుతూ దళిత సంఘాలను ఎరవేసి మంత్రి పదవి సంపాదించుకున్న మంత్రి వివేక్ వెంకటస్వామి దళితులపై అగ్రకులాల వారితో ఇలాంటి అసత్యపు ప్రచారాలు చేయించడం యావత్ దళిత సమాజానికే సిగ్గుచేటు అని అన్నారు. రమణా రావు పై కేసు నమోదు చెయ్యాలని అన్నారు. గతంలో పేపర్ కట్టింగ్స్ ఫార్వర్డ్ చేసినందుకు బీఆర్ఎస్ కార్యకర్తల పై కేసులు నమోదు చేసిన పోలీస్ శాఖ వారు ఏవిధంగా స్పందిస్తారో వేచి చూస్తామని,మంత్రి అధికారానికి తలొగ్గి తగు న్యాయం చెయ్యక పోతే రామగుండం సిపి కి కంప్లైంట్ ఇచ్చి పెద్ద ఎత్తున్న నిరసన కార్యక్రమాలు చేపడతామని తెలియజేశారు. దళితుల పై జరుగుతున్న దాడులను ఆపాల్సిన స్థానంలో ఉండి మంత్రి వివేక్ వెంకటస్వామి అగ్రకులాలకు కొమ్ము కాస్తూ తన పిఏలతో దళితులపై కక్షపూరితంగా అసత్యపు ప్రచారాలు చేయించడం బాధాకరమని ఇలాంటి సంఘటనలు మరల జరిగితే తగిన బుద్ధి చెబుతామని అన్నారు. మంత్రి వివేక్ వెంకట స్వామికి చేతనైతే మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ కంటే ఎక్కువ నిధులు తీసుకొచ్చి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయాలని, ఎన్నికల సమయంలో తను ఇచ్చిన సొంత మేనిఫెస్టో అమలు అయ్యేటట్టు చూడాలి. దళితులపై అసత్యపు ప్రచారాలు చేస్తే భవిష్యత్తులో తగిన మూల్యం చెల్లించక తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు రామిడి కుమార్,గడ్డం రాజు,ఆర్నే సతీష్,మాజీ కౌన్సిలర్ రెవెల్లి ఓదేలు,యువ నాయకులు కరుణాకర్,అరుణ్ రిషి,దేవి సాయి, నస్పురి శివ, మణికుమార్, చంద్ర కిరణ్, దినేష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# విస్తృతంగా వాహనాల తనిఖీలు



**ప్రతిపక్షం వెంకటాపురం, జులై 26 :**
ములుగు జిల్లా నూగూరు వెంకటాపురం పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రధాన రహదారిపై శుక్రవారం వచ్చే పోయే వాహనాలను క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించారు. ఈనెల 28 వ తేదీ నుండి ఆగస్టు 3 వరకు మావోయిస్టుల వారోత్సవాల సందర్భంగా పోలీస్ శాఖ అప్రమత్తమైంది. ఇందులో భాగంగా వెంకటాపురం మండలం లోని బోదాపురం, తిప్పాపురం క్రాస్ రోడ్స్ ప్రధాన రహదారిపై వెంకటాపురం ఎస్ఐ తిరుపతిరావు ఆధ్వర్యంలో వాహనాల తనిఖీలను నిర్వహించి అపరిచిత వ్యక్తుల సమాచారాన్ని రాబట్టారు. ఈ తనిఖీల కార్యక్రమంలో శిక్షణ ఎస్.ఐ.లు సాయి కృష్ణ, తిరుపతిరెడ్డి, ఆలుబాక బేస్ క్యాంపు సిఆర్పిఎఫ్ సిబ్బంది, సివిల్ పోలీసులు పాల్గొన్నారు.

## శ్రీవారి పరకామణి సేవలో పాల్గొన్న మల్కాజిగిరి విలేకరులు...



**మల్కాజిగిరి జనసముద్రం న్యూస్ జూలై 26**
మల్కాజిగిరి నియోజకవర్గంలో ఆదాబ్ హైదరాబాద్, ఘంటారావమ్, నేటిధాత్రి దినపత్రికలలో విలేకరులుగా పనిచేస్తున్న కుమ్మరి రాజు, ఎన్వి రమణ, తుపాకుల రమేష్ , శుక్రవారం తిరుమలలోని శ్రీవారి పరకామణి సేవలో పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా ఆదాబ్ హైదరాబాద్ రిపోర్టర్ కుమ్మరి రాజు మాట్లాడుతూ గతంలో పరకాల సేవ కేవలం ప్రభుత్వ ఉద్యోగులకు, రిటైర్డ్ ఉద్యోగులకే ఉన్న అవకాశాన్ని ఇటీవల టీటీడీ సామాన్య ప్రజలకు కూడా సేవలో పాల్గొనే అవకాశం కల్పించడం, ఆ సేవలో తమకు అవకాశం దొరకడం అదృష్టంగా భావిస్తున్నామని అన్నారు.

# ప్రజా పాలన ప్రగతి బాట కార్యక్రమంలో పాల్గొన్న ఖానాపూర్ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్







**జనసముద్రం ప్రజా ప్రతినిధి జన్నారం మండలం**
జులై 25 శుక్రవారం రోజున ఖానాపూర్ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ మంచిర్యాల జిల్లా కలెక్టర్ దీపక్ కుమార్ మొదటగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందించే పథకాలన్నీ ప్రజలు వినియోగించుకోవాలని ఈరోజు జరిగిన కళ్యాణ లక్ష్మి చెక్కుల మరియు రేషన్ కార్డుల పంపిణీలో భాగంగా ఆయన మాట్లాడుతూ రేషన్ కార్డుల సమస్యలు మరియు 200 యూనిట్ల కరెంటు సిలిండర్ సబ్సిడీ ఎవరికైతే అందడం లేదో వారు నేరుగా తాసిల్దార్ ఆఫీస్ లో దరఖాస్తు చేసుకోవచ్చని వారు చెప్పారు అనంతరం ఖానాపూర్ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ మాట్లాడుతూ ప్రజలకు ఉన్న అన్ని సమస్యలను నేను అందుబాటులో ఉండి పరిష్కరిస్తానని ఇందిరమ్మ ఇండ్లలో భాగంగా ఎవరైనా ఫారెస్ట్ అధికారులు ఇది కోరేరియా మా ప్రాంతం నుండి ఇసుక తరలింపు చేయొద్దని ట్రాక్టర్లను సీజ్ చేసిన యెడల వారిపై కఠిన చర్యలు తప్పవని ఒకవేళ ఉద్యోగరీత్యా ఇక్కడ మేము చేయమని ఎవరన్నా మాకు చెప్తే వారు ఎక్కడికి వెళ్లాలో నిర్ణయించుకుంటే పై అధికారుల దృష్టికి తీసుకువెళ్లి నేనే వారిని దగ్గరుండి బదిలీ చేస్తానని వారు అన్నారు అంతేకాకుండా గ్రామాలలో పశువులు అడవికి మేతకు పోయిల కట్టెలకు వెళ్లిన వారిని ఫారెస్ట్ అధికారులు బెదిరిస్తూ వారిపై అక్రమ కేసులు పెడితే సహించేదే లేదని వారు ఈరోజు ప్రజల సమక్షంలో మాట్లాడారు అదేవిధంగా భారీ వాహనాల రాకపోకలను ధర్నాల ద్వారా చేసుకోవద్దని సామరస్యంగా చేసుకోవాలని ఈ వాహనాల రాకపోకల గురించి ఇప్పటికే ప్రభుత్వం దృష్టికి నేను తీసుకువెళ్లానని అతి త్వరలో ప్రభుత్వం స్పందించి యధావిధిగా భారీ వాహనాలను నడిచేలా నేను చూస్తానని అన్నారు ఈ యొక్క కార్యక్రమంలో జన్నారం మండల తాసిల్దార్ రాజ మనోహర్ రెడ్డి ఎంపీడీవో ఉమర్ షరీఫ్ డిప్యూటీ తాసిల్దార్ రామ్మోహన్రావు ఆర్ఐ గంగరాజు భానుచందర్ మార్కెట్ కమిటీ చైర్మన్ లక్ష్మీనారాయణ ఏఎంసి చైర్మన్ అల్లం రవి పసిఉల్ల అల్లం వెంకట్రాజ్యం లాకావత్ నందు నాయక్ దాముక కర్ణాకర్ మరియు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

## ఆళ్లపాడు గ్రామంలో వ్యవసాయ కార్మిక సంఘం గ్రామ మహాసభ



**బోనకల్, మధిర నియోజవర్గం, ఖమ్మం జిల్లా, జనసముద్రం న్యూస్ ప్రతినిధి, జూలై 26: –**
మండలం లోని ఆళ్లపాడు గ్రామంలో శుక్రవారం గ్రామ వ్యవసాయ కార్మిక సంఘం మహాసభను మరీదు కోటమ్మ అధ్యక్షతన నిర్వహించడం జరిగినది. ఈ మహాసభకు ముఖ్యఅతిథిగా బోనకల్ మండల వ్యవసాయ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి బంధం శ్రీనివాసరావు హాజరై మాట్లాడుతూ... రోజురోజుకీ నిత్యవసర వస్తువుల ధరలు పెరుగుదలను దృష్టిలో పెట్టుకొని రైతులు సహృదయంతో ఆలోచించి వ్యవసాయ కూలీలకు కూలి రేట్లు కొంతమేర పెంచాలని, సిపిఎం పోరాట ఫలితంగా తెచ్చుకున్న గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం నిర్వీర్యం చేయాలని చూస్తుందని దాన్ని అడ్డుకోవాలంటే వ్యవసాయ కార్మికులందరూ ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. అనంతరం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్ష కార్యదర్శులుగా మరీదు కోటమ్మ, బండి నాగేంద్ర లను, సభ్యులుగా బండి విజయనిర్మల, సుగుణ, నాగరత్నం, పద్మ, సైదమ్మ, రేణుక, బండి నాగేశ్వరరావు లను కమిటి సభ్యులుగా ఎన్నుకున్నారు. ఈ మహాసభ లో వ్యవసాయ కార్మిక సంఘం బోనకల్ మండల కమిటీ సభ్యులు కొమ్మినేని సీతారాములు పాల్గొన్నారు.

# ఇతినా ఇస్సాబ్ ఉత్నా బాగాదారి

- ఎంత జనాభానో అంత వాటా సాధించుకునేఅంతవరకు ఓబీసీలు ఏకం కావాలి
- లోకసభ ప్రతిపక్ష నేత శ్రీ రాహుల్ గాంధీ





**జన సముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా**
ఢిల్లీలో ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ ఓబిసి డిపార్ట్మెంట్ "బాగాదారి న్యాయ సమ్మేళన్" కార్యక్రమంలో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఇన్చార్జ్ ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి శ్రీమతి మీనాక్షి నటరాజన్ తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుల బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ రవాణా శాఖ మంత్రివర్యులు శ్రీ పొన్నం ప్రభాకర్ గార్లతో యాదాద్రి భువనగిరి జిల్లా నుండి జైబాబు జైభీమ్ జైసంవిధాన్ కోఆర్డినేటర్ పోత్నక్ ప్రమోద్ కుమార్ పాల్గొనడం జరిగింది ఈకార్యక్రమంలో ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు శ్రీ మల్లికార్జున కార్గే, లోకసభ ప్రతిపక్ష నేత శ్రీ రాహుల్ గాంధీ గారు మాట్లాడుతూ బాగాధారి సమ్మేళనకు విచ్చేసిన వారంతా మీ మీ ప్రాంతాలకు వెళ్లి మీ మీ గ్రామాలలో ఓబీసీలందరూ ఐక్యంగా ఓబీసీల జనాభా ఎంత ఓబిసిల వాటా అంత సాధించుకోలేనంతవరకు భారత దేశంలో ఉన్న బిజెపి పార్టీ పైన పోరాటం చేసి బీసీల కుల గణనను సాధించుకొని హక్కులను కూడా ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాలందరూ 50% మించి కూడా రిజర్వేషన్లు పొందడం కోసం ఆనాడు బాబాసాహెబ్ అంబేద్కర్ గారు రాసిన రాజ్యాంగం ప్రకారం బీసీల యొక్క వాటాను తెల్చుకొని హక్కులను సాధించుకునే అంతవరకు పోరాటం చేయాలని రానున్న తరుణంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే కచ్చితంగా దేశవ్యాప్తంగా ఎవరి జనాభా ప్రకారం వారికి వాటాలు అందించి రాజ్యాంగఫలాలు అందరికీ అందే విధంగా ప్రజా సామ్యుద్ధంగా అందిస్తామని తెలియజేశారు ఈకార్యక్రమంలో పడిగెల ప్రదీప్ ఆంజనేయులు గౌడ్ భిక్షం రామలింగం యాదవ్ శ్రీనివాస్ నేత తదితరులు పాల్గొనడం జరిగింది.

## పోటీ ప్రపంచంలో ఉన్నతిని సాధించగలం - డీఈవో



**యాదాద్రి భువనగిరి జిల్లా (జులై.26) జనసముద్రం న్యూస్ భూదాన్ పోచంపల్లి:–**
విద్యార్థులలో సైంటిఫిక్ టెంపర్మెంటును పెంపొందించేందుకు ఆధునిక బోధనను అందించేందుకు బోధనలో ప్రయోగాలు చేయడం ద్వారా ప్రత్యక్ష అనుభవం పొంది నేటి పోటీ ప్రపంచంలో ఉన్నతిని సాధించగలమని జిల్లా విద్యాధికారి కే.సత్యనారాయణ అన్నారు.మండల పరిధిలోని జూలూరు ఉన్నత పాఠశాలలో ఈనెల 24 నుండి అటల్ టింకరింగ్ ల్యాబ్స్ పై జరుగుచున్న శిక్షణ కార్యక్రమానికి హాజరయ్యారు.ఈ శిక్షణ ద్వారా భౌతిక శాస్త్ర పరికరాలను ఇన్స్టాల్ చేసే విధానాన్ని రిసోర్స్ పర్సంటే శిక్షణ పొందే ఉపాధ్యాయులకు తెలియపరుస్తారన్నారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి ప్రభాకర్,మానిటరింగ్ అకాడమిక్ అధికారి జానీ అబ్దుల్ తదితరులు పాల్గొన్నారు.

# లిటిల్ ఫ్లవర్ పబ్లిక్ స్కూల్ పెట్టుబడి వేడుక కార్యక్రమం

- ముఖ్యఅతిథిగా కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి





**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (జూలై.26) జనసముద్రం న్యూస్**
రామంతపూర్ లోని లిటిల్ ఫ్లవర్ పబ్లిక్ స్కూల్ లో పెట్టుబడి వేడుక కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది.ఈ కార్యక్రమానికి రామంతపూర్ డివిజన్ కార్పొరేటర్ మందుముల రజిత పరమేశ్వర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. కార్యక్రమాన్ని కార్పొరేటర్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం విద్యాభ్యాసంలో, ఇతర అంశాలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సర్టిఫికెట్లు, నియామక పత్రాలు అందజేశారు.ఈ సందర్భంగా రజిత పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. లిటిల్ ఫ్లవర్ పబ్లిక్ స్కూల్ ఆధునిక బోధన విధానాలను పాటిస్తూ, విద్యార్థుల్లో సమగ్ర అభివృద్ధిని లక్ష్యంగా పెట్టుకొని పని చేస్తోందన్నారు.విద్యార్థులు బాల్యంలోనే పాఠశాల విద్యతో పాటు ఆటలు,సాంస్కృతిక కార్యక్రమాలు,సామాజిక సేవ వంటి అనుభవాలు పొందడం ద్వారా నాయకత్వ లక్షణాలు వికసిస్తాయని,తద్వారా వారు భవిష్యత్తులో క్రమశిక్షణ గల ప్రతిభావంతులైన పౌరులుగా మారతారని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరెస్పాండెంట్ బ్రదర్ జోసెఫ్ పాతాల, ఉపాధ్యాయ సిబ్బంది,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన కొత్త రేషన్ కార్డులను లబ్ధిదారులకు పంపిణీ చేసిన మాజీ సర్పంచ్ కృష్ణారెడ్డి



**జన సముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా**
భువనగిరి మండలంలోని వడపర్తి గ్రామంలో భువనగిరి యాదాద్రి జిల్లాలో కొత్త రేషన్ కార్డులు మరియు రేషన్ కార్డులలో కుటుంబ సభ్యులను చేర్చిన ప్రోసిడింగ్ లను లబ్దిదారులకు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వడపర్తి మాజీ మాజీ సర్పంచ్ ఎలిమినేటి క్రిష్ణారెడ్డి మాట్లాడుతు గత ప్రభుత్వం గడిచిన పది సంవత్సరాలలో ప్రజలకు రేషన్ కార్డులు ఇవ్వకుండా ప్రజలను ఇబ్బందికి గురిచేసిందని కానీ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే రేషన్ కార్డుల పంపిణీ చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు జిన్న సత్తయ్య, ఉపాధ్యక్షుడు ఉద్దమారి రవి, మాజీ వార్డు సభ్యులు ఎర్ర మహేష్ ,బబ్బిలి జగత్ జమాలపురం వెంకటేష్, చీమల ప్రవీణ్, షేక షేక్ షానూర్ గోరేమియా, వంగేటి రేణుక ,జిన్న నాగలక్ష్మి ,జిన్నశైలజ సంకూరి శ్రీకాంత్, బరిగె నర్సింహ్మా మాడబోయిన మౌనిక మరియు ప్రజలు పాల్గొన్నారు.

# లక్షణాలు ఉన్న ప్రతి ఒక్కరికీ నిర్ధారణ పరీక్షలు నిర్వహించాలి... జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**జన సముద్రం న్యూస్ : జూలై 26 ( పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్ )**
సీజనల్ వ్యాధి లక్షణాలు ఉన్న ప్రతి ఒక్కరికి తప్పనిసరిగా నిర్ధారణ పరీక్షలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. తేదీ 24 జులై గురువారం రోజు జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష పెద్దపల్లి పట్టణంలో ఉన్న ప్రభుత్వ జిల్లా ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రభుత్వ ఆసుపత్రిలోని ఆయుష్ ఆసుపత్రిని పరిశీలించి,నూతనంగా నిర్మాణం జరుగుతున్న 100 పడకల ఆసుపత్రి పనులు , నిర్మాణం పూర్తి చేసుకున్న తాత్కాలిక క్యాజువాలిటి ను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ, ఆసుపత్రి వెనుక ఉన్న చిన్న సందు విస్తరించి అక్కడి నుంచి



పేషెంట్ తరలింపు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. సీజనల్ వ్యాధుల వ్యాప్తి నియంత్రణకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. వ్యాధి



లక్షణాలు ఉన్న ప్రతి ఒక్కరికి తప్పనిసరిగా నిర్ధారణ పరీక్షలు నిర్వహించాలని, డెంగ్యూ మలేరియా చికెన్ గున్యా కేసులు తప్పనిసరిగా రిపోర్ట్ అయ్యేలా చూడాలని అన్నారు. ఈ తనిఖీలలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్, ఆర్.ఎం.ఓ డాక్టర్ విజయ్, నర్సింగ్ సూపర్డెంట్ జమున సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# లంచం డిమాండ్ చేసిన పారిశుద్ధ్య కార్మికుల ను విధుల నుంచి తొలగింపు.....జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**జన సముద్రం న్యూస్ : జూలై 26 ( పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్ )**
లంచం డిమాండ్ చేసిన ఔట్ సోర్సింగ్ పారిశుధ్య కార్మికులను విధుల నుంచి తొలగిస్తూ జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. (రామగుండం) గోదావరిఖని జనరల్ ఆసుపత్రి లో శుక్రవారం ఆకస్మిక తనిఖీ సమయంలో ఆసుపత్రిలో ఔట్ సోర్సింగ్ ఏజెన్సీ ద్వారా పారిశుధ్య కార్మికులుగా విధులు నిర్వహిస్తున్న హనుమంతు, లావణ్య రోగుల నుంచి లంచం డబ్బులు డిమాండ్ చేస్తున్నారని, డబ్బులు ఇవ్వని పేషెంట్ బెడ్ల వద్ద క్లీనింగ్ చేయకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నట్లు రోగుల ఫిర్యాదు ద్వారా తెలుసుకున్న కలెక్టర్



వెంటనే సంబంధిత ఔట్ సోర్సింగ్ సిబ్బంది సర్వీసులను టెర్మినేట్ చేస్తూ నిర్ణయం తీసుకున్నారు. ఔట్ సోర్సింగ్ పారిశుద్ధ్య సిబ్బంది హనుమంతు, లావణ్య లను ఆసుపత్రి పరిసర ప్రాంతాల్లో అనుమతించడానికి వీలులేదని కలెక్టర్ గోదావరిఖని జనరల్ ఆసుపత్రి వైద్య సూపరింటెండెంట్ ను ఆదేశించారు. పేద ప్రజలకు కార్పొరేట్ స్థాయి వైద్య వసతులను పూర్తి ఉచితంగా అందించాలని లక్ష్యంతో ప్రభుత్వం పని చేస్తుంటే ఇటువంటి ఔట్ సోర్సింగ్ సిబ్బంది ఆ లక్ష్యానికి తూట్లు పొడుస్తూ పేద రోగులను ఇబ్బందులకు గురి చేస్తూ జిల్లా యంత్రాంగానికి అవమానకర పరిస్థితులు తీసుకువచ్చారని కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. రోగుల దగ్గర నుంచి డబ్బులు డిమాండ్ చేసే సిబ్బంది ఇంకా ఎవరైనా ఉంటే గుర్తించి విధుల నుంచి తొలగించాలని లేనిపక్షంలో ఔట్ సోర్సింగ్ ఏజెన్సీ లైసెన్సు రద్దు చేయడం జరుగుతుందని కలెక్టర్ సంబంధిత ఏజెన్సీ వర్గాలను హెచ్చరించారు.

# ఆపద్బాంధవుడు మంచికి మారుపేరు చామకూర మల్లారెడ్డి

- **మాజీ సర్పంచ్ వేముల సంజీవ గౌడ్**

**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (జులై.26)**
జనసముద్రం న్యూస్ ఘట్కేసర్ మండలం ఘనపూర్ గ్రామ మాజీ సర్పంచ్ వేముల సంజీవ గౌడ్ ఒక ప్రకటనలో తెలియజేస్తూ తనకు గత పది రోజుల క్రితం ఛాతిలో నొప్పి రావడం వలన తాను వెంటనే సూర్య హాస్పిటల్ ఎండి మనోహర్ ని సంప్రదించడం జరిగిందని,వెంటనే హాస్పిటల్ కి రమ్మని చెప్పడంతో తాను హాస్పిటల్ కి వెళ్లానని,తనకు కొన్ని పరీక్షలు చేయడం వలన గుండెకు సంబంధించిన సమస్య ఉన్నదని తెలుపడంతో వెంటనే మల్లారెడ్డి నారాయణ



హాస్పిటల్ కి వెళ్లాలని సూచించారు.తనకు ఏమి చేయాలో తోచని స్థితిలో చామకూర మల్లారెడ్డి ని సంప్రదించడం జరిగినది.వెంటనే స్పందించి మా హాస్పిటల్ కి రావాలని చెప్పడంతో మల్లారెడ్డి హాస్పిటల్ కి వెళ్లడం జరిగింది.అక్కడికి వెళ్లేసరికి మల్లారెడ్డి అన్ని ఏర్పాట్లు చేసి డాక్టర్లను అందుబాటులో ఉంచి,అన్ని పరీక్షలు చేయించిన తర్వాత తనకు గుండెకు సంబంధించిన స్టంటు వేయడం జరిగిందన్నారు.తన ఆర్థిక స్తోమతను గమనించి తనకు శస్త్ర చికిత్సకు ఎటువంటి ఆర్థిక ఇబ్బంది లేకుండా,స్టంట్ వేసి తన ప్రాణాలను కాపాడిన ప్రాణదాత తనకు పునర్జన్మ ఇచ్చిన మల్లారెడ్డికి రుణం ఎప్పటికీ తీరదని,హాస్పిటల్ లో బీదవారికి వారు చేస్తున్న సేవలు చూసి తాను చలించిపోయానని ,నిజజీవితంలో దేవుని చూస్తామో లేదో గాని నిజంగా దేవుని రూపంలో మల్లారెడ్డి ని చూసి తాను చాలా గర్వపడుతున్నానని,తనకు పునర్జన్మ నిచ్చిన మల్లారెడ్డి,మనోహర్,డాక్టర్ భద్రారెడ్డికి తాను,తన కుటుంబ సభ్యులు ఎప్పటికీ రుణపడి ఉంటామని ఘనాపూర్ గ్రామం మాజీ సర్పంచ్ వేముల సంజీవ గౌడ్ తెలియజేశారు.

# తుఫాన్ కారణంగా మ్యాన్ హెూల్ డైన్ వరదలు స్కూల్ పిల్లలు విద్యార్థులు యువకులు అప్రమత్తంగా ఉండాలి

- **ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి**
- **కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎలిమినేటి కృష్ణారెడ్డి**

**యాదాద్రి భువనగిరి జిల్లా (జులై.26)**
**జనసముద్రం న్యూస్ :**
:-రాష్ట్ర వ్యాప్తంగా కురుస్తున్న వర్షాలతో రైతులు, విద్యార్థులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మాజీ సర్పంచ్



ఎలిమినేటి కృష్ణారెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు చెరువులు, వాగులు, నాళాలు,డ్రైనేజీలు పొంగిపొర్లే ప్రమాదం ఉందని,అలాగే ఈదురు గాలులు వలన చెట్లు,విద్యుత్ స్తంభాలు,విద్యుత్ తీగలు, పట్ల జాగ్రత్త ఉండాలని,శిథిలావస్థలో ఉన్న గృహాలలో ఉంటున్న వారు అప్రమత్తంగా ఉండాలని,లోతట్టు ప్రాంతాలకు దూరంగా ఉంటూ,జాగ్రత్తలు పాటించాలని విజ్ఞప్తి చేశారు.ప్రజా ప్రతినిధులు, అధికారులు, నాయకులు ప్రజలకు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉంటూ సమస్యలను పరిష్కరించాలని కోరారు.

# ముష్టికుంట్ల గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు

**బోనకల్, మధిర నియోజవర్గం, ఖమ్మం జిల్లా, జనసముద్రం న్యూస్ ప్రతినిధి, జూలై 26: –**
మండలంలోని ముష్టికుంట్ల గ్రామంలో మధిర వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ షేక్ బాబు బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలోకి ముష్టికుంట్ల కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ సమక్షంలో చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా మైనార్టీ ఉపాధ్యక్షుడు జనిమియ షేక్, బోయినపల్లి మురళి, ముస్తఫా షేక్, మండల మైనార్టీ అధ్యక్షుడు షాజహాన్ షేక్, మీరా



సాహెబ్ షేక్, బంధం నాగేశ్వరావు, బోయినపల్లి వేణు, వీరబాబు, గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు చాంద్, సురభి నరసింహారావు పాల్గొన్నారు.

# ఫెర్టిలైజర్ దుకాణాలను సందర్శించిన అధికారులు,

**జనసముద్రం న్యూస్ భీమారం జులై 26:**
రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు శుక్రవారం రోజున భీమారం మండలంలోని ఫెర్టిలైజర్ దుకాణాలను భీమారం మండల వ్యవసాయ అధికారి సుధాకర్, ఎస్సై కే. శ్వేత, తహసిల్దార్ సదానందం క్షేత్రస్థాయిలో పరిశీలించారు, వానాకాలంలో రైతులు సాగు చేస్తున్న పంటలకు ప్రభుత్వం యూరియా ను సరఫరా చేస్తున్నట్టు, యూరియాను పూర్తిస్థాయిలో రైతులకు ఫెర్టిలైజర్ దుకాణదారులు అందజేయాలని, అలాకాకుండా బ్లాక్ మార్కెట్లో విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని,



ఫెర్టిలైజర్ దుకాణదారులు దుకాణంలో నిల్వ ఉన్న మందులను స్టాక్ బోర్డుపై రాయాలని, ప్రభుత్వ నిబంధనల ప్రకారం ధరల పట్టిక షాపు యందు ఉంచాలని ఆదేశించారు,

# సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తగా ఉండండి -కొత్తపల్లిలో వైద్య శిబిరం

**జన సముద్రం న్యూస్, భీమారం జులై 26 :**
భీమారం మండలంలోని కొత్తపల్లి గ్రామపంచాయతీలో సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించడానికి శుక్రవారం రోజునమెడికల్ క్యాంప్ నిర్వహించారు. ఈ మెడికల్ క్యాంపు లో ఓపిలో పరీక్షించిన 61 మందికి అవసరమైన మందులను పంపిణీ చేశారు, 8 మంది రక్త





నమూనాలను తీసుకున్నారు. ఈ సందర్భంగా ప్రజలకు వర్షాకాలంలో వచ్చే వ్యాధుల గురించి అవగాహన కల్పించారు. వర్షాకాలంలో నివాస ప్రాంతాల్లో నీరు నిల్వ లేకుండా చూడాలని సూచించారు. ఈ సందర్భంగా గ్రామంలో డ్రై డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వసుంధర, ఏఎన్ఎం ఎ. సుజాత, ఎం ఎల్ హెచ్ పి అప్సర, మానస, ఆశా వర్కర్లు ఎ. లక్ష్మి, డి. స్వరూప పాల్గొన్నారు.

# ఓపెన్ 10 వ తరగతి, ఇంటర్ అడ్మిషన్ల కొరకు దరఖాస్తులు

**బోనకల్, మధిర నియోజవర్గం, ఖమ్మం జిల్లా, జనసముద్రం న్యూస్ ప్రతినిధి, జూలై 26: –**
బోనకల్ మండలం లోని చైతన్య విద్యాలయం లో 2025, 26వ విద్యా సంవత్సరం వరకు ఓపెన్ స్కూల్ వన్ సిట్టింగ్ విద్య ద్వారా 10వ తరగతి, ఇంటర్ లో ప్రవేశాల కొరకు అడ్మిషన్ జరుగుతున్నాయని, పాఠశాల కరస్పాండెంట్ షేక్ హసన్ ఒక ప్రకటన ద్వారా తెలిపారు. ఇందులో భాగంగా శుక్రవారం



మండల విద్యాధికారి దోమల పుల్లయ్య బ్రోచర్ ని ఆవిష్కరించారు. సంప్రదించవలసిన నెంబర్లు 9866153180, 8897475358 ఈ కార్యక్రమంలో హెచ్ఎం శ్రీనివాసరావు, మండల క్లస్టర్లు, ఎంఆర్సి సిబ్బంది, రేగళ్ల రాణి, పాల్గొన్నారు.

# తీజ్ పండుగ లో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల అయిలయ్య

**జన సముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా**
యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలం మాదాపూర్ గ్రామం కెవుల తండాలో బంజారాల తీజ్ పండుగ వేడుకలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల అయిలయ్య పాల్గొని గిరిజన ప్రజలు సంప్రదాయ దుస్తువులతో నృత్యం చేశారు. నవ ధాన్యాలను బుట్టలో వేసి తొమ్మిది రోజుల పాటు పూజలు చేసి దానిని తలలో పెట్టుకోని ఊరేగింపు చేస్తారు.ఈ పండుగ లో బీర్ల అయిలయ్య పాల్గొని వారితో కలిసి డాన్స్ చేశారు.



# అల్లంపూర్ జోగులాంబ శక్తిపీఠంన్నీ దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య ..



**జన సముద్రం న్యూస్ జిల్లా ప్రతినిధి:**
యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో ఆలేర్ నియోజవర్గం మాజీ ఎమ్మెల్యే బూడిదబిక్షమయ్య గౌడ్ ఈరోజు తన కుటుంబ సభ్యులతో కలిసి అల్లంపూర్ జోగులాంబ అమ్మవారి దర్శనానికి విచ్చేసినారు .ప్రత్యేక ఆహ్వానించి పూజారులు వారి కుటుంబ సభ్యులకు ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి దర్శించుకున్నారు జోగులాంబ అమ్మవారి ప్రసాదం ఆలయ సిబ్బంది పూజారులు అందజేశారు. సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోనే మహిమగల అమ్మవారి గొప్ప శక్తిపీఠం జోగులాంబ అమ్మవారు దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు.

# రాష్ట్ర బిజెపి రథసారధి పివిఎన్ మాధవ్ జిల్లా పర్యటన విజయవంతం చేయండి

**కదిరి,జనసముద్రం న్యూస్, జూలై 26:**

భారతీయజనతాపార్టీకదిరి అసెంబ్లీకి సంబంధించిన రాష్ట్ర నాయకులు జిల్లా నాయకులు మండల స్థాయి నాయకులు శుక్రవారం ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ ఎదురుగా ఉన్న ఎన్జీవో ఆఫీస్ నందు విస్తృతస్థాయి సమావేశం నిర్వహించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు మరియు జిల్లా నాయకులు మండల అధ్యక్షులు మాట్లాడుతూ ఈనెల31వ తేదీన రాష్ట్ర అధ్యక్షుడు పివిఎన్ మాధవ్ అధ్యక్షుడిహెూదాలోపుట్టపర్తికివిచ్చేస్తున్నసందర్భంగా వారి పర్యటనను విజయవంతం చేయాలని పిలుపునివ్వడం జరిగింది.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తలుపులుగంగాధర్,పిటిఆంజనేయులు,జిల్లాజనరల్ సెక్రటరీ ఓబులేసు,రేపల్లె రామకృష్ణ,గొడ్డెన్లవెంకటేష్, సుదర్శన్,కడపలసోమశేఖర్,వేణుగోపాల్ రెడ్డి,పట్టణ అధ్యక్షుడు పీట్ల రామకృష్ణ,మండల అధ్యక్షులు వెంకటేష్,బాబ్జాన్,వేమనారాయణ,రమేష్, ఆనంద్, కొత్త రమేష్ బాబు,షేక్ సమీవుల్లా,అశోక్ బాబు, కృష్ణవేణి అమ్మ,కిష్టప్ప, నాగార్జున,సురేష్ గోపి,నరేష్ మరియు నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





# బంగారు కుటుంబాలు, మార్గదర్శకులను వేగవంతంగా గుర్తించండి.

- డాక్యుమెంటేషన్ త్వరితగతిన అప్లోడ్ చేయండి.
- అధికారులు ప్రతివారం వసతి వసతి గృహాలను సందర్శించాలి.
- ఈ కే వై సి పూర్తి చేయాలి.జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్

**పుట్టపర్తి,జన సముద్రం న్యూస్,జూలై 26:-**

బంగారుకుటుంబాలు,మార్గదర్శకులనుగుర్తించడం లో వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో పి4, బంగారు కుటుంబాల దత్తత, మార్గదర్శుల ఎంపిక, నమోదు, గ్రామసభలు,ప్రభుత్వ పథకాల సేవలు, ప్రజాస్పందనలు వంటి వివిధ అంశాలపై ఆర్డీవోలు, నియోజకవర్గ,మండల స్పెషల్ ఆఫీసర్లు, ఎంపీడీవోలు, తహశీల్దార్లు తో జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు.

ఈసందర్భంగాజిల్లాకలెక్టర్టీఎస్చేతన్ మాట్లాడుతూ బంగారు కుటుంబాల దత్తత, మార్గదర్శుల ఎంపిక,నమోదు క్షేత్రస్థాయిలో వేగవంతంగా పూర్తిచేసితప్పకఆన్లైన్లో నమోదు చేయాలని అన్నారు. అందరూ అధికారుల సమన్వయంతో గ్రామ సభలను నిర్వహించి వారి వద్ద నుండి సానుకూల ప్రజా స్పందనలను సేకరించాలని అన్నారు.ఆయా క్షేత్రస్థాయిలో ఉన్న కార్యాలయాల డాక్యుమెంటేషన్ అప్లోడింగ్వేగవంతంగాచేయాలని అన్నారు.





సచివాలయాలలో బదిలీలు జరిగిన కారణంగా లోటుపాట్లు లేకుండా ఆగస్టు 1వ తేదీన పెన్షన్ పంపిణీకి చర్యలు తీసుకోవాలని ఏమాత్రం నిర్లక్ష్యం,జాప్యం చేయకుండా ఉండాలన్నారు. ఆయా మండలాలలో ఉన్న వసతి గృహాలకు అధికారులు వారంలో ఒక మారు సందర్శించి త్రాగునీరు సరఫరా,నీటి పైపులైన్ల మరమ్మతులు తదితరాలు తనిఖీచేసి సమస్యలు ఉంటే వెంటనే పరిష్కరించాలని అన్నారు.అలాగే ప్రస్తుతం సీజనల్ వ్యాధులు సంక్రమించకుండా వసతి గృహాల్లో ఉన్న విద్యార్థినీ విద్యార్థులు తప్పక నీటిని వేడి చేసి చల్లార్చి త్రాగే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు.ఆయా మండలాల ఎంపీడీవోలు తల్లికి వందనం కొరకు వచ్చిన దరఖాస్తులను పరిశీలించాలని వెంటనే తగు చర్యలుతీసుకోవాలని ఆదేశించారు.

ఈకేవైసీ వేగవంతంగా పూర్తి చేయాలని అన్నారు. మైగ్రేషన్నాణ్యతగాచేయాలనిపొరపాట్లకుతావివ్వరాదని అన్నారు.

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సేవలపై ప్రజల నుండి సానుకూల ప్రజాస్పందనలు వచ్చేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో సిపిఓ విజయకుమార్,డి ఆర్ డి ఎ పి డి నరసయ్య,ఎస్ డి సి లు సూర్యనారాయణ రెడ్డి, రామసుబ్బయ్య,సాంఘిక సంక్షేమ శాఖ డిడి శివ రంగ ప్రసాద్,ఆర్డబ్ల్యుఎస్ ఎస్ఈ, సర్వ శిక్ష పిఓ జయరాజు,డిప్యూటీసీఈఓ,జెడ్పితదితర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర అభివృద్ధి కొరకు అహర్నిశలు కష్టపడుతున్న కూటమి ప్రభుత్వ నేతలు : రాష్ట్ర రోడ్లు, రవాణాశాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి





**జనసముద్రంన్యూస్, జూలై 26, కారంపూడి:**

పల్నాడుజిల్లా మాచర్ల నియోజకవర్గం లోని మండల కేంద్రమైన కారంపూడి తో పాటు మండలంలోని ఒప్పిచర్ల గ్రామంలో పలు అభివృద్ధి పనులకు రాష్ట్ర రవాణా, భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి, స్థానిక శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానంద రెడ్డి, పల్నాడుజిల్లాతెలుగుదేశంపార్టీఅధ్యక్షులుకొమ్మాలపాటి శ్రీధర్ తో కలసి శుక్రవారం శ్రీకారం చుట్టారు. ఈ అభివృద్ధి కార్యక్రమాలలో భాగంగా కారంపూడి లోని మాచర్ల రోడ్ లో గల ఎస్సీ కాలనీలో 15 లక్షల రూపాయలతో నిర్మించ తలపెట్టిన కమ్యూనిటీ హాల్ కు శంకుస్థాపన చేశారు. అనంతరం ఆ కాలనీలోనే ముగ్గురు నేతలు సుపరిపాలనలో తొలి అడుగు, ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో భాగంగా అక్కడప్రజలను కలుసుకొని సమస్యలను తెలుసుకుని తాను చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను గురించి వివరించారు. అనంతరం మండలంలోని ఒప్పిచర్ల గ్రామంలో కారంపూడి రోడ్ లో గల బీసీ కాలనీలో ఒడియ రాజుల కొరకు 20 లక్షల రూపాయలతో నిర్మించనున్న కమ్యూనిటీ హాల్ కు శంకుస్థాపన చేశారు. అదే గ్రామంలో ముస్లింల కొరకు 20 లక్షల రూపాయలతో నిర్మించనున్న కమ్యూనిటీ హాలు కూడా శంకుస్థాపన చేసిన అనంతరం,మంత్రి జనార్ధన్ రెడ్డి మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాల వైఎస్ఆర్సిపి పరిపాలనలో చేసిన అప్పుల వలన రాష్ట్రంలో అభివృద్ధి పనులకు కొంచెం ఆలస్యమైంది కానీ,అభివృద్ధి పనులు, ప్రజా సంక్షేమ కార్యక్రమాలు మాత్రం ఆగనివ్వకుండా కూటమి ప్రభుత్వం మంచి పరిపాలన అందిస్తూ ముందుకు సాగుతుందని వివరించారు. గత పరిపాలనలో జరిగిన వినాశనాన్ని సరిచేసుకుంటూ సూపర్ సిక్స్ లోని హామీలను అన్నిటినీ నెరవేర్చడానికి మన ముఖ్యమంత్రి ఎంతో కష్టపడుతున్నారని, ప్రజలందరూ కూటమి ప్రభుత్వం చేస్తున్న ఈ అభివృద్ధి పనులను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వాన్ని ఆశీర్వదించాల్సిందిగా కోరారు. స్థానిక శాసనసభ్యులు బ్రహ్మానంద రెడ్డి మాట్లాడుతూ కుల మతాలకు అతీతంగా అందరి కోరికలను తీర్చడానికై కూటమిప్రభుత్వం,ముఖ్యమంత్రిచంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లు ఎంతో కష్టపడుతున్నారని చెప్పారు,. ఎన్నికల సమయంలో మేము ఇచ్చిన హామీల్లో భాగంగా అన్ని వర్గాలకు కమ్యూనిటీ హాల్స్ ను నిర్మిస్తున్నామని చెప్పారు. అలాగే ప్రభుత్వం ఇచ్చే సంక్షేమ పథకాలు ప్రతి కుటుంబానికి అందేలా కృషి చేస్తున్నామన్నారు. సూపర్ సిక్స్ లో భాగంగా ఆగస్టు 15వ తేదీ నుండి మహిళలకు ప్రత్యేక ఉచిత బస్సుల సౌకర్యాన్ని మన ముఖ్యమంత్రిచంద్రబాబునాయుడుప్రవేశపెట్టబోతున్నాడని చెప్పారు.

ఈ అభివృద్ధి కార్యక్రమాల్లో పంగులూరి పుల్లయ్య, పంగులూరు అంజయ్య, గాడిపర్తి రమాదేవి పూర్ణయ్య, గోళ్ళ సురేష్ యాదవ్, కారంపూడి పట్టణ టిడిపి మాజీ అధ్యక్షుడు కటికల బాలకృష్ణ , బొమ్మినశేషగిరిరావు,రామావత్సరస్వతిబాలునాయక్ , పలిశెట్టి రాఘవ నాయుడు, జనసేన నాయకులు భూసా రామాంజనేయులు, కేసానుపల్లి కృష్ణ, బిజెపి నాయకులుశెట్టిహనుమంతరావు మరియు పలువురు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మీ ఇంట్లో మీ పిల్లలకు ఇలాంటి భోజనం పెడతారా?

## పాముదుర్తి ప్రాథమిక హై స్కూల్ లో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్నం భోజనం పై ఆగ్రహం వ్యక్తం చేసిన పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

**పుట్టపర్తి, జనసముద్రం న్యూస్, జూలై 26:-**

పుట్టపర్తి నియోజకవర్గం లోని బుక్కపట్నం మండలం పాముదుర్తి ప్రాథమిక ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం సక్రమంగా లేదని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.ఇలాంటి భోజనం మీ ఇంట్లో ఉన్న పిల్లలకు కూడాపెడతారాఅనిమధ్యాహ్నంభోజనఏజెన్సీనిర్వాహకుల పైన అక్కడున్న పాఠశాల ప్రధానోపాధ్యాయుల పై తీవ్ర అసహనాన్ని వ్యక్తం చేశారు. మారాల పంచాయతీలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా అక్కడికి విచ్చేసిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి కి ఆ పాఠశాల తల్లిదండ్రులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు అక్కడే సమీపంలోఉన్నపాముదుర్తిప్రాథమిక ఉన్నత పాఠశాలను శుక్రవారం ఎమ్మెల్యే ఆకస్మికంగా తనిఖీ చేశారు.

పాఠశాలలో విద్యార్థులకు ప్రభుత్వం ద్వారా అందించే మధ్యాహ్న భోజనం చాలా అధ్వానంగా ఉన్నట్టు విద్యార్థులు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి కి ఫోన్ ద్వారా తెలియజేశారు.వెంటనే ఆ పాఠశాలను ఎమ్మెల్యే విజిట్ చేసి మధ్యాహ్న భోజనం నాణ్యతను పరిశీలించారు. విద్యార్థులకు అందించే అన్నం,ఆకుకూర పప్పు చాలా నీళ్లగా ఎంతో అధ్వాన్నంగా ఉందని ఎమ్మెల్యే పల్లె సింధూర అసంతృప్తిని వ్యక్తం చేశారు.

ఇలాంటిఆహారం పిల్లలకు ఇకపై పెట్టవద్దని ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వెంకట నరసమ్మను మధ్యాహ్న ఏజెన్సీ నిర్వాహకులు గిరిప్రసాద్ పిలిచి తీవ్రంగా మందలించారు.అన్నం,ఆకుకూరపప్పు,కోడి గ్రుడ్డు,మజ్జిగ తోకూడిన నాణ్యమైన ఆహారాన్ని పిల్లలకు అందించాలని, ఇలా అయితే ఎలా అని ప్రశ్నించారు.మీకు చేత కాకపోతే చెప్పండి మధ్యాహ్న ఏజెన్సీని రద్దుచేసి మరొకరికి అప్పగిస్తామని హెచ్చరించారు. విద్యార్థులకు అందించే ఆహారం సక్రమంగా ఉందా లేదా అనే విషయాన్ని కనీసం పాఠశాల హెచ్ఎం పర్యవేక్షణ చేయకపోవడాన్ని తీవ్ర ఆసహనాన్ని వ్యక్తం చేశారు.

పాఠశాలలో చదివే పేద విద్యార్థులందరూ మన మన పిల్లలే కదా మన ఇంట్లో మన పిల్లలకు కూడా ఇలాంటి ఆహారం పెడుతామా అని ప్రశ్నించారు.మన ఇంట్లో మన పిల్లలకు మంచి ఆహారాన్ని ఇస్తామో అలాంటి భోజనమే పాఠశాలలో కూడా నాణ్యమైన ఆహారాన్ని విద్యార్థులకు అందించాలనిప్రభుత్వపాఠశాలప్రధానోపాధ్యాయురాలకు మధ్యాహ్న ఏజెన్సీ నిర్వాహకులకు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి సూచించారు. అనంతరం 7వ తరగతి పాఠశాల విద్యార్థులకు ఇండియా భౌగోళిక పరిస్థితులపై ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రత్యేక పాఠ్యాంశాన్ని బోధించారు. ఎమ్మెల్యే బ్లాక్ బోర్డుపై జాతీయ పక్షి నెమలి బొమ్మను వేసి విద్యార్థులతో జాతీయ పక్షి నెమలి చిత్రలేకాన్ని విద్యార్థులతో వేయించారు. మీకు మంచి ఆహారాన్ని భోజనం పెడుతున్నారా? లేదా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.ప్రభుత్వం విద్యార్థులకు అన్ని సౌకర్యాలు ఏర్పాటుచేసినాణ్యమైనవిద్యను,పౌష్టికాహారాన్నిఅందిస్తోందని విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత చదువులు అభ్యసించాలని కోరారు.

విద్యార్థులకు అర్థమయ్యే విధంగా పాఠ్యాంశాలను బోధించాలనిఎమ్మెల్యేపల్లె సింధూర రెడ్డి ఉపాధ్యాయులకు సూచించారు.





# పెంచిన కరెంట్ చార్జీలను తగ్గించాలి స్మార్ట్ మీటర్లను రద్దు చేయాలి

- షిరిడి సాయి ఎలక్ట్రికల్స్ సంస్థలో జరిగిన అవినీతిని వెలికి తీయాలి
- 2019 - 24 మధ్య వసూలు చేసిన 1500 కోట్లను వెనక్కి తిరిగి చెల్లించాలి
- 2024... 25 మధ్య బలవంతంగా వసూలు చేసిన 2,787 కోట్లను రద్దు చేయాలి : సిపిఐ పల్నాడు జిల్లా సహాయ కార్యదర్శి కాసా రాంబాబు డిమాండ్

**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా,నర్సరావుపేట, జూలై 26:**

భారతకమ్యూనిస్టుపార్టీ సిపిఐ ఆధ్వర్యంలో నర్సరావుపేట పట్టణంలోని ఏంజెల్ టాకీస్ వద్ద రాష్ట్ర ప్రభుత్వం పెంచినటువంటి కరెంట్ చార్జీలను తగ్గించాలని, స్మార్ట్ మీటర్లలను రద్దు చేయాలని, షిర్డీసాయి ఎలక్ట్రికల్ సంస్థలో జరిగినటువంటి అవినీతిని వెలికి తీయాలని బలవంతంగా బిగిస్తున్న స్మార్ట్ మీట్లను తొలగించాలని డిమాండ్చేస్తూనిరసనకార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ పల్నాడు జిల్లా సహాయ కార్యదర్శి కాసా రాంబాబు మాట్లాడుతూ.. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తూ పేద మధ్యతరగతి ప్రజల పైన కరెంట్ చార్జీల భారాన్ని విపరీతంగాపెంచుతుందనిస్మార్ట్మీటర్ల పేరుతో ప్రజలను ఆదానికంపెనీనిలువు దోపిడీ చేస్తుందని వాటిని తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

ఈనిరసన కార్యక్రమంలో సిహెచ్ సత్యనారాయణ రాజు, సిపిఐ పట్టణ కార్యదర్శి ఎస్ కే చిన్న జాన్ సైదా, సిపిఐ సీనియర్ నాయకులు ఉప్పలపాటి రంగయ్య, మహిళా సమైక్యకార్యదర్శిఎస్.దేవి,సిపిఐ నాయకులు నాగేశ్వరావు, మదన్మోహన్, నాగూర్, అంకారావు, కోటి తదితరులు పాల్గొన్నారు.




# మదనపల్లె టమోటా మార్కెట్ యార్డులో లారీ కిందపడి యూపీ వాసి దుర్మరణం



**జనసముద్రం న్యూస్, మదనపల్లి, జులై 26:**

మదనపల్లె టమోటా మార్కెట్లో లారీ కిందపడి యూపీ వాసి దుర్మరణం చెందాడు. ఇందుకు సంబంధించి 2టౌన్ పోలీసుల కథనం ప్రకారం, ఉత్తరప్రదేశ్ రాష్ట్రం, కాశిగంజ్ జిల్లా, నంగులా తానాకు చెందిన మోర్ సింగ్50,అదే ఊరికి చెందిన మరో 80మందితో ఐదేళ్ల క్రితం మదనపల్లికి వచ్చారు. బ్రతుకుతెరువు నిమిత్తం టమోటా మార్కెట్ యార్డులోని ఎల్టిసి మండిలో దినసరి కూలీగా పనిచేస్తున్నాడు. గురువారం రాత్రి లారీ రివర్స్ రావడంతో కిందపడి మృతి చెందాడు.

# బి జీ హ్యూమన్ రైట్స్ యాంటీ కరప్షన్ తూర్పుగోదావరి జిల్లా వైస్ చైర్మన్ గా పిల్లి కాంతారావు

**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా జూలై 26 ద్వారకాతిరుమల మండల ప్రతినిధి.**

బిజి హ్యూమన్ రైట్స్ & యాంటీ కరప్షన్ తూర్పుగోదావరి జిల్లా వైస్ చైర్మన్ గా పిల్లి కాంతారావు నియమితుల య్యారని శుక్రవారం ఆయన తెలియజేశారు

ఈ సందర్భంగా పిల్లి కాంతారావు మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఈ పదవిలో నియమించిన బి & జి హ్యూమన్ రైట్స్ వ్యవస్థాపక అధ్యక్షులు నేషనల్ ఫౌండర్ గుండారెడ్డి మల్లికార్జున్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేసి అనంతరం ఆయన మాట్లాడుతూ తన దృష్టికి వచ్చిన ప్రతి సమస్యను తనదిగా భావించి ఎటువంటి స్వార్థ ప్రయోజనాలు చూసుకోకుండా మానవ హక్కులను అదేవిధంగా అవినీతి నిర్మూలన కు ఏ విధంగా ముందుకు పోవాలో ఆ విధంగా పోరాటం చేసి న్యాయం జరిగేలా చేస్తాను అని కాంతారావు తెలిపారు

ఈ సందర్భంగా ఆయనకు సహకరించిన నేషనల్ డైరెక్టర్ భయపనేని వెంకటేశ్వర్లు తూర్పుగోదావరి జిల్లా చైర్మన్ తుపాకుల వెంకన్న బాబు ఏలూరు జిల్లా చైర్మన్ కొండా రమేష్ కి కృతజ్ఞతలు తెలియజేశారు.



# సేంద్రియ జీవన ఎరువులను వాడండి. జిల్లా వనరుల కేంద్రం నరసరావుపేట






**జన సముద్రం న్యూస్,పల్నాడు జిల్లా ప్రతినిధి,జులై 26.**

పల్నాడు జిల్లా మాచర్ల మండలంలో మాచర్ల నందు ది.25.07.2025 తేదీ నాడు జిల్లా వనరుల కేంద్రం నరసరావుపేట వారి ఆధ్వర్యంలో రైతు శిక్షణ కేంద్రం నిర్వహించారు. శిక్షణా కార్యక్రమంలో జిల్లా వనరుల కేంద్ర వ్యవసాయ అధికారి ఎం అరుణ మాట్లాడుతూ నేల ఆరోగ్య పరిస్థితి గురించి వివరిస్తూ కేంద్ర ప్రభుత్వ పథకమైన ప్రణామ్ లో భాగంగా రసాయన ఎరువులను వాడకాన్ని తగ్గించి సేంద్రియ జీవన ఎరువులను వాడి తే నేల కు చాలా అనుకూలంగా ఉంటుందని పంట దిగుబడి పెరుగుతుందని తెలిపారు. దీనివలన సూక్ష్మ పోషకాలు మొక్కలకు బాగా అందటంతో పాటు నేలలోని భాస్వరాన్ని మొక్కలకు అందజేయడం ఎండు తెగుళ్ల రాకుండా ఉండటం జరుగుతుందని తెలిపారు.

అనంతరం మాచర్ల మండల వ్యవసాయ అధికారి డి పాప కుమారి మాట్లాడుతూ రైతులు అందరూ పత్తి పంటలోబోర్డర్ క్రాప్ గా జొన్న లేదా మొక్కజొన్న పైరును ఒక వరుసలో నాటుకున్నట్లయితే రసం పీల్చు పురుగుల భారీనుండిప్రతిపంటనుకాపాడుకోవచ్చుఅనిసూచించారు. మెట్ట పైరు వేసే ముందు పచ్చి రొట్ట పైరును సాగు చేసినట్లయితే భూసారాన్ని పెంచుకోవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి ఎం మార్కండేయులు జి ప్రతాప్ కుమార్ అంజి నాయక్ మాచర్ల మండల రైతు సేవా కేంద్రాల సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

# ఏలూరు .ఏ.ఆవులయ్య ఆదేశాలు చింతలపూడి ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో దాడులు

**జనసముద్రం న్యూస్ చింతలపూడి ప్రతినిధి జులై 26**

చింతలపూడిమండలంకామవరపుకోట కె.ఎస్.రామవరం గ్రామము లో చింతలపూడి ఎక్సైజ్ స్టేషన్ అధికారులు మరియు వారి సిబ్బంది ఎక్సైజ్ నేరములు కొరకు దాడులు నిర్వహించగా కాగిత నాగరాజు వద్ద నుండి (2) లీటర్లు నాటు సారాయి ను స్వాధీన పరచుకొని అతని పై కేసు నమోదు చేయడమైనది, మరియు ఆ వ్యక్తి కి నాటు సారాయి సరఫరా చేసిన గుంటుపల్లి గ్రామము నకు చెందిన పరసా చిన్నమ్మ అని విచారణ లో తెలియగా సదరు మహిళ పరార్ అవ్వగా, అక్కడ (4) లీటర్లు నాటు సారాయి స్వాధీన పరచుకొని ఆ మహిళ పై పరారీ కేసు నమోదు చేయడమైనది!



మొత్తంగా(6)లీటర్లునాటుసారాయిస్వాధీన చేసుకున్నారు. ఈ దాడులలో స్థానిక చింతలపూడి ఎక్సైజ్ స్టేషన్ ఎస్.ఐ. అబ్దుల్ ఖలీల్ , జె.జగ్గారావు మరియు సిబ్బంది పాల్గొన్నారని సి.ఐ.పి.అశోక్ తెలిపినారు!

fb/janasamudram
www.janasamudram.com
www.epaper.janasamudram.com
youtube / janasamudram.com

## టీ.నరసాపురం జూనియర్ కాలేజీలో శక్తి యాప్,
## మహిళా భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించిన టీ నరసాపురం ఎస్ఐ జయ బాబు

**జనసముద్రం న్యూస్ జులై 26**

టీ.నరసాపురంమహిళల భద్రత, శక్తి యాప్ వినియోగం, సైబర్ నేరాలపై జాగ్రత్తలు మరియు రోడ్డు భద్రత అంశాలపై అవగాహన కల్పించేందుకు టీ.నరసాపురం మండలం జగ్గవరం గ్రామములో హై స్కూల్ లో ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించిన ఎస్ఐ జయ బాబు

ఏలూరు జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్, ఐపీఎస్ 2025ఆదేశాలపై పోలవరం డీఎస్పీ ఎం. వెంకటేశ్వర రావు పర్యవేక్షణలో జీలుగుమిల్లి ఇన్‌స్పెక్టర్ బి. వెంకటేశ్వర రావు ఆధ్వర్యంలో మరియు టీ.నరసాపురం ఎస్ఐ జయబాబు నేతృత్వంలో నిర్వహించబడింది.




**శక్తి యాప్ అవగాహన:** మహిళలు అత్యవసర సమయంలో పోలీసుల సహాయం పొందేందుకు శక్తి యాప్ ఎంతో ఉపయోగకరమని, అందరూ తప్పనిసరిగా తమ ఫోన్లలో శక్తి యాప్ డౌన్‌లోడ్ చేసుకోవాలని సూచించారు.

మహిళా భద్రతపై ఇంటర్నెట్, మోడరన్ కమ్యూనికేషన్ వేదికలవాడకంలో మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలు, వాటిపై చట్టబద్ధమైన పరిష్కార మార్గాలు వివరించారు.

సైబర్ నేరాలపై హెచ్చరికలు సోషల్ మీడియా మోసాలు, ఫేక్ అకౌంట్లు, డేటా షేరింగ్ వల్ల ఎదురయ్యే ప్రమాదాలు గురించి విద్యార్థులకు వివరించి, డిజిటల్ భద్రత పాటించాల్సిన విధానాలను వివరించారు.

రోడ్డు భద్రత ట్రాఫిక్ నిబంధనలు పాటించాలన్నా, హెల్మెట్, సీటు బెల్ట్ వాడకాన్ని అలవాటు చేసుకోవాలి. యువత ట్రాఫిక్ నియమాలను ఉల్లంఘిస్తే వారి భవిష్యత్తు ప్రమాదంలో పడవచ్చని హెచ్చరించారు.

ఈకార్యక్రమంలోజగ్గవరంహైస్కూల్ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు,పోలీస్ సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొని శక్తి యాప్ ను ద్వారా మహిళల, బాలికల

భద్రత పట్ల ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లుగా టీ నర్సాపురం ఎస్ఐ జయ బాబు తెలియ చేసినారు

## వాహనాలు తనిఖీ చేసిన డిఎస్పి



**జనసముద్రం న్యూస్ గుడివాడ ప్రతినిధి. జులై.26.**

గుడివాడ పట్టణ ఏ జీకే సెంటర్లో గుడివాడ సబ్ డివిజనల్ పోలీసు అధికారి వి.దీరజ్ వినీల్ సారథ్యంలో గుడివాడ టూ టౌన్ ఇన్స్పెక్టర్ జి. ఆర్. కె. హనీష్, సబ్ ఇన్స్పెక్టర్ వి.జాస్మిన్ మరియు సిబ్బంది వాహనాలు తనఖీ చేసినారు. సదరు వాహనాల తనఖీలో భాగంగా నెంబరు ప్లేట్లు లేని మోటారు సైకిల్స్ ని గుర్తించి, విధిగా మోటారు సైకిల్స్ కు ప్రభుత్వ నిబందనల ప్రకారం నిర్ణీత నెంబరు ప్లేట్లు వుండాలని, వాహనదారులు సరైన వాహన దృవ పత్రాలు కలిగివుండాలని, లైసెన్స్ లు లేకుండా వాహనాలు నడపరాదని, మైనర్ పిల్లలకు మోటారు సైకిల్స్ ఇవ్వొద్దని, మానవ జన్మ అన్ని జన్మలలో అతి ముఖ్యమైన జన్మ అందుకే ప్రతి వాహనదారుడు రోడ్డు ప్రమాదాల బారిన పడకుండా మరియు కుటుంబాలు రోడ్డున పడకుండా తప్పని సరిగా శిరస్త్రాణం ధరించమని చెప్పడమే కాకుండా, మోటారు వాహనాలచట్టంగురించిఅవగాహనకలిగించడమేకాకుండా,పలువాహనదారులకుజరిమానాలువిధించినారు.

## వైయస్ షర్మిల రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసిన కైపు వెంకటకృష్ణా రెడ్డి

**దర్శి జూలై 26 జన సముద్రం న్యూస్ :**



ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలారెడ్డి రెడ్డిని విజయవాడలోని పార్టీ కార్యాలయంలో రాష్ట్ర అసంఘటత కార్మికుల మరియు ఉద్యోగుల చైర్మన్ దర్శి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కైపు వెంకటకృష్ణా రెడ్డి మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్రంలో పంచాయతీ నిధుల రాకపోవడం విషయం అలాగే గ్రామాల్లో పారిశుద్ధ కార్మికులు జీతాలు లేక వాళ్ళు ఎదుర్కొంటున్న సమస్యల మీద అలాగే చీమకుర్తి గ్రానైట్ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల గురించి మరియు త్వరలో తిరుపతి శ్రీ సిటీలో కార్మికుల గురించి జరపబోయే కార్యక్రమాల గురించి దర్శి నియోజకవర్గం లో రైతుల సమస్యల సమస్యలపై మరువు నియోజకవర్గంలో పార్టీ సంస్థాగత నిర్మాణం గురించి వైఎస్ షర్మిలారెడ్డి తో నియోజకవర్గ ఇన్చార్జ్కైపు వెంకటకృష్ణా రెడ్డి చర్చించారు.

ముఖ్యంగా దర్శి నియోజకవర్గ దొనకొండ ప్రభుత్వ భూముల, దర్శి ఇంటర్నేషనల్ డ్రైవింగ్ స్కూల్, మొగిలగుండ ఆగిపోయిన నిర్మాణ పనులతో పాటు తదితర వాటిపై సుదీర్ఘంగా చర్చించారు. అలాగే నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యలపై కూడా ఆమె పలు సూచనలు చేసినట్లు తెలిసింది. నియోజకవర్గంలోని స్థానిక సమస్యలు పరిష్కారం కాకపోతే ముఖ్యమంత్రి చంద్రబాబుకు లేక ద్వారా నియోజకవర్గ సమస్యలను తెలియజేసి వాటి పరిష్కారానికి కృషి చేస్తామని ఆమె చెప్పినట్లు ఆయన పేర్కొన్నారు.

## స్కూల్ టోర్నమెంట్ – సీజన్ 3 కబడ్డీ & క్రికెట్ ఫైనల్స్ విజయవంతం





**- సత్యకుమార్ ఆశీస్సులతో క్రీడా ప్రాంగణంలో విద్యార్థుల ప్రతిభ పరవళ్లు**
**- కబడ్డీ - క్రికెట్ పోటీల్లో కొత్తపేట స్కూల్‌ల ఆధిపత్యం**
**-ప్రతిభా ప్రదర్శనకు వేదికగా ధర్మవరం మైదానం - యువతకు క్రీడల బలమై ఎదుగుదల!.**
**- సత్యకుమార్ ఆశీస్సులతో క్రీడల విజయవిజయం.**
**మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు.**

**ధర్మవరం,జన సముద్రం న్యూస్,జూలై 26:-**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి శ్రీ సత్య కుమార్ యాదవ్ ఆశీస్సులతో ధర్మవరం టౌన్‌లోని ఆర్డిటి మైదానంలో నిర్వహించిన స్కూల్ టోర్నమెంట్ – సీజన్ 3 కబడ్డీ మరియు క్రికెట్ ఫైనల్ పోటీలు అత్యంత ఉత్సాహభరితంగా,విజయవంతంగాపూర్తయ్యాయి.

ఈ క్రీడా పోటీలు విద్యార్థుల్లో క్రీడాస్ఫూర్తిని అభివృద్ధి చేయడమే కాక,బహుముఖ ప్రతిభను ప్రదర్శించుకునే వేదికగా నిలిచాయి.ఫైనల్ పోటీలకు ముఖ్య అతిథిగా మంత్రి నియోజకవర్గ ఇన్‌చార్జ్ హరీష్ బాబు హాజరై, మ్యాచ్‌లనుప్రారంభించి,విజేతలకుట్రోఫీలు అందజేశారు. బాలికల విభాగంలో కబడ్డీలో మున్సిపల్ హై స్కూల్, కొత్తపేట విజేతగా నిలవగా, కేజీబీవీ మోటుమర్ల రన్నరప్‌గా నిలిచింది.బాలుర విభాగంలో ఎస్పీసీఎస్ రైల్వే స్కూల్, కొత్తపేట జట్టు విజేతగా, జెడ్పీహెచ్ఎస్ గొట్లూరు జట్టు రన్నరప్‌గా నిలిచింది. క్రికెట్ పోటీల్లో బాలికల విభాగంలో మున్సిపల్ స్కూల్ కొత్తపేట జట్టు విజేతగా,ఏపీ మోడల్ స్కూల్ రన్నరప్‌గా నిలిచింది. బాలుర విభాగంలో ఎస్పీసీఎస్ రైల్వే హై స్కూల్ విజేతగా,ఏపీ మోడల్ స్కూల్ జట్టు రన్నరప్‌గా నిలిచింది.

ఈ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ, విద్యార్థులలో ప్రతిభ,క్రీడా నైపుణ్యాలను వెలికితీసే ఈ తరహా పోటీలు ఎంతో అవసరం.మంత్రి సత్య కుమార్ యాదవ్ మార్గదర్శనంలో ధర్మవరం నియోజకవర్గంలో విద్య, క్రీడా అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి పని చేస్తోంది అని పేర్కొన్నారు.

క్రీడా పోటీలు విజయవంతం కావడంలో కీలకంగా వ్యవహరించిన ఉపాధ్యాయులు,సిబ్బంది, మరియు స్పాన్సర్లను ఈ సందర్భంగా శాలువాలు కప్పి

సన్మానించడం జరిగింది. విద్యార్థుల కృషి,టీచర్ల నిబద్ధత,సంఘటిత సహకారం ఈ టోర్నమెంట్‌ను ఘనవిజయంగా నిలిపిందని నిర్వాహకులు తెలిపారు.

ఈ కార్యక్రమంలో రూరల్ మండల అధ్యక్షుడు గొట్లూరు చంద్ర,బత్తలపల్లి మండల అధ్యక్షుడు ఆకులేటి భాస్కర్, బీజేపీ నాయకులు బిల్లే శ్రీనివాస్,పోతుకుంట రాజు, జూటూరు వెంకటేష్, పోతులనగేపల్లి లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## అధికారుల ఆదేశాలు బేఖాతార్..!

**- దర్జాగా కొనసాగుతున్న అక్రమ గృహ నిర్మాణం**
**- ఇంటి గుమ్మానికే పరిమితమైన అధికారుల హెచ్చరిక**
**- పంచాయతీ అధికారులు నోటీసులు జారీ చేసిన లెక్క చేయని కబ్జాదారులు**

**అన్నమయ్య జిల్లా జూలై 25 జనసముద్రం న్యూస్**

అన్నమయ్య జిల్లా సుండుపల్లి మండలం, రాయవరం గ్రామపంచాయతీ చీనేవాండ్ల పల్లిలో గత కొన్ని రోజులుగా అక్రమ కట్టడాలు నిర్మాణాలు జోరుగా సాగుతున్నాయి. గ్రామ కంఠం 831 సర్వే నెంబర్లో కొద్దిమేర విలువైన భూములు ఉన్నాయి. ప్రభుత్వ అవసరాలకోసం గ్రామ కంఠంలోని డీకేటి భూములు ప్రభుత్వం ఎప్పుడైనా ఎలాగైనా వాడుకోవచ్చని చట్టం చెబుతుంది.అయితేగతకొద్దిరోజులుగాఆక్రమనదారులు శరవేగంగా నిర్మాణ పనులు సాగిస్తున్నారు.

అయితే ఊర్లోని గ్రామ ప్రజలు నిర్మాణ సమయంలో ఫిర్యాదు చేసిన లెక్కచేయకుండా రూఫ్ లెవెల్ వరకు పనులు సాగించారు.ఈ విషయంపై గ్రామస్తులు కలెక్టర్ ఫిర్యాదు చేయడంతో అక్రమ నిర్మాణ పనులు నిలుపుదజేయాలని మండల అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

అయితే గతవారం పంచాయతీ అధికారులు అక్రమనదారులు ఇంటికి వెళ్లి నోటీసులు జారీచేసిన వారు తిరస్కరించడంతో అధికారులు వారి ఇంటికి గుమ్మానికినోటీసులు అతికించారు.

అయితే గురువారం పంచాయతీ అధికారులను కూడా లెక్క చేయకుండా ఆక్రమణదారులు స్లాబ్ వేసేందుకు సిద్ధమయ్యారు.ఈ విషయం పై పంచాయతీ అధికారులు మీడియా ప్రతినిధులు వివరణ కోరగా ఆక్రమనదారులకు నోటీసులు జారీ చేసిన వారు కట్టడాలు నిలుపుదల చేయలేదని పోలీసు వారికి ఫిర్యాదు చేశామని తెలిపారు.

అధికారులుఇప్పటికైనా స్పందించి అక్రమనదారులపై తగు చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో గ్రామంలో



ఘర్షణలు జరిగే అవకాశం ఉందని ఆ ఊరి గ్రామస్తులు కోరుతున్నారు. రెవెన్యూ అధికారులు ఉదాసినతోనే గ్రామ కంఠంలోని భూములకు రక్షణ లేకుండా పోతుందని చర్చించుకుంటున్నారు.

## రుద్రంపల్లిలో గుప్తనిధుల కోసం తవ్వకాలు... ?



**-తవ్వకాలు జరుపుతున్న పోలీస్ అదుపులో ముఠా.**
**-వెంటనే పోలీసులకు గ్రామస్తులు సమాచారం ఘటనపై చేరవేత.**
**-ఈ ఘటనలో 14 మంది వ్యక్తులు, ఒక జెసిబి ,రెండు కార్లు పోలీస్ అదుపులో తీసుకున్న వైనం.**
**-ఈ ఘటనలో మిగిలిన ఆరు మంది వ్యక్తులు పరారీ....**

**కుందుర్పి ,జూలై,26 (జన సముద్రం) న్యూస్**

మండల పోలీస్ స్టేషన్ పరిధిలోని ఏనుముల దొడ్డి గ్రామపంచాయతీలో మజార రుద్రంపల్లి గ్రామంలో బిసలప్ప ఆలయ ప్రాంగణం సమీపంలో గురువారం రాత్రి రెండు గంటల సమయంలో గుర్తుతెలియని 20 మంది వ్యక్తులు గుప్తనిధుల కోసం జెసిబి యంత్రం సహాయంతో తవ్వకాలు జరుపుతున్న సంఘటన చోటుచేసుకుంది.

ఈ క్రమంలోనే ఆ గ్రామస్తులు ఈ ఘటన పై పోలీసులకు చరవాణి ద్వారా సమాచారం చేరవేశారు అనిసమాచారంతెలిసింది.హుటాహుటేనా పోలీసులు సంఘటన స్థలాన్ని సందర్శించి పరిశీలించారు అని సమాచారం తెలిసింది. ఈ ఘటనలో 14 మంది వ్యక్తులు, ఒక జెసిబి వాహనం, రెండు కార్లును పోలీసు అదుపులోకి తీసుకొని కళ్యాణదుర్గం స్టేషన్ కు తరలించినట్టు సమాచారం తెలిసింది.

ఈ ఘటనలో మిగిలిన ఆరు మంది పరారైనట్టు సమాచారం తెలిసింది. ఈ ఘటనలో రుద్రంపల్లి, అనంతపురం, కేరళకు, ఎస్ మల్లాపురం, కు చెందిన ప్రాంతాలు వారు ఉన్నట్టు ఆ గ్రామస్తుల సమాచారం తెలిసింది.

ఈ ఘటన పైన ఆగ మేఘాల మీద దావానలంలా మండలంలోఈఘటనవ్యాప్తి చెందాలా విస్తరించింది. ఈ విషయం పైన పాత్రకేయలు ఆయా గ్రామ ప్రజలును ఘటన క్షేత్రస్థాయిలో విచారించుకోగా ఈ ఘటన జరిగిన విషయం వాస్తవం అని పలువురు ఆ గ్రామస్తులు ద్వారా సమాచారం తెలిసింది. ఈ ఘటన పైన మరింత పూర్తి సమాచారం పోలీసుల విచారణలో తెలియాల్సి ఉంది. ఈ గుప్త నిధులు తవ్వకాల ఘటనపై విలేకరులు ఎస్సై నగేష్ ను దూరవాణి ద్వారా వివరణ కోరగా ఈ క్రైమ్ ఘటన తమ దృష్టికి ఇంకా రాలేదని, వస్తే సమాచారం తెలియజేస్తామని తెలిపారు.

ఏదేమైనా పోలీసులు ఘటనపైన సాయం త్రం విలేకరులసమావేశంలోమరిన్నివివరాలునుపోలీసులు వెల్లడి చేస్తామని చెప్పినట్టు సమాచారం తెలిసింది.

## మత్తు పదార్థాలతో భ్రష్టు పట్టి పోతున్న సమాజం..!!

**- విద్యార్థినీయులని చదివించాలా.. వద్దా..? ప్రశ్నార్థకంగా మారిన తల్లిదండ్రుల భయానకం..?**
**- గంజాయి, మద్యం మత్తులో రోడ్లపైన ఆకతాయిలు చేస్తున్న వాహన శబ్దాలకి..!! ప్రాణాలను గుప్పెట్లో పెట్టుకొని రోడ్లపైన నడిచి వస్తున్న విద్యార్థులు, పాదాచార్యులు..!!**
**- పార్టీల పేర్లు చెప్పుకుంటూ, నాయకులు పేర్లు చెప్పుకుంటూ, చలామణి అవుతున్న ఆకతాయిలు.. రౌడీ మూకలు..!!**
**- ఇటువంటి వారికి.. "అధికార నాయకులు".. వత్తాసు పలకడం..!**
**- భావితరాలకు, సమాజానికి సూచనలు మన నాయకులు ఇస్తున్నది ఏంటి..!! అంటూ ప్రశ్నిస్తున్న అన్నమయ్య జిల్లా కాంగ్రెస్ స్పోక్ పర్సన్ డాక్టర్ సయ్యద్ అహ్మద్..!**

**అన్నమయ్య జిల్లా జూలై 26 జనసముద్రం న్యూస్**

అన్నమయ్యజిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గంలోని రైల్వే కోడూరు పట్టణము నందు, చిట్వేల్ రూట్లో ఉన్న గర్ల్స్ హై స్కూల్ వద్ద మరియు టోల్గేట్ వద్ద నుండి రైల్వే స్టేషన్ వరకు, ఉన్న విద్యాసంస్థలు లోని విద్యార్థినిలు ను కొంతమంది ఆకతాయిలు మోటార్ వెహికల్ లో త్రిబుల్ డ్రైవింగ్ చేస్తూ సైలెన్సర్ లు ఊడదీసి అమ్మాయిలు దగ్గరికి బండ్లు రానివ్వడం ఎక్స్ లెటర్ రైస్ చేయడం స్టూడెంట్స్ ని ఇబ్బంది పెట్టడంజరుగుతుందని.. మద్యం మత్తులో.. బంగాకు మత్తులోనూ, ఆకతాయిలు పాదాచారులపై కిమోటార్ బైకులు రాణించడము, విద్యార్థినీయులను హేళన చేయడము.. వాళ్ళ వద్దకు వెళ్లి బైక్ రైడ్ చేయడము జరుగుతున్నాయి అంటూ విద్యార్థినిలు మరియు వారి తల్లిదండ్రులు వాపోతున్నారంటూ ప్రజలు చెప్పుకొస్తున్నారు..

ఈ విషయాన్ని ఆ నోట ఈ నోట నుండి అన్నమయ్య జిల్లా కాంగ్రెస్ స్పోక్ పర్సన్ డాక్టర్ సయ్యద్ అహ్మద్ కు తెలపగా వారు స్పందించి రైల్వే కోడూర్ సబ్ ఇన్స్పెక్టర్ కి తన లెటర్ ప్యాడ్ ద్వారా కంప్లైంట్ ఇవ్వడం జరిగినది, ఈ కంప్లైంట్ చదివి ఎస్సై సానుకూలంగా స్పందించి మేము తగు చర్యలు తీసుకుంటాము అని ఎస్సై చెప్పడం జరిగినది.. అని డాక్టర్ సయ్యద్ అహ్మద్ చెప్పుకొచ్చారు.. రైల్వేకోడూరులో అనేకచోట్ల గంజాయి, డ్రగ్స్, కుకెన్ అనేక మత్తుపదార్థాలతో యువత చెల్లరేగిపోవడం జరుగుతున్నదని.. రెండు నెలల ముందు రెడ్డి వారి పల్లి రూట్ లో కొంతమంది ఆకతాయిలు కత్తులతో వీరంగంచేయడం,కొట్టుకోవడం కూడా జరిగిందని.. రంగనాయకుల పేటలో ఒక వ్యక్తి గంజాయి మత్తులోఆవీధిలో ఉన్నటువంటి మోటర్ బైక్లని పగల గొట్టడంవారు పోలీస్ స్టేషన్ కి వచ్చి కంప్లైంట్ ఇవ్వడం..ఆ అబ్బాయి పోలీసుల వద్దే చాలా

దురుసుగా ప్రవర్తించాడు.. పోలీస్ వారిని పుష్ప సినిమాలోని డైలాగులు వాడుతూ పరార్ కావడం కూడా జరిగినది, అంటూ ప్రజలు చెప్పుకొస్తున్నారు.. ఇదిఇలానే కొనసాగితే విద్యార్థినిలు తమ చదువులను ఆపేసిఇంటిదగ్గరేఉండవలసివస్తుందంటూతల్లిదండ్రులు వాపోతున్నారు..




కనుక పోలీస్ వారు తగు చర్యలుతీసుకునిరైల్వేకోడూర్మరియుఓబులవారిపల్లి, చిట్వేలు మండలం.. ఇలా చెప్పుకుంటూ పోతూ ఉంటేఅన్నమయ్య జిల్లాలో చాలా చోట్ల విచ్చలవిడిగా మత్తు పదార్థాలు అమ్మకాలు జరుగుతున్నాయి అంటూ ప్రజలు మేధావులు చెప్పుకొస్తున్నారు.. ఇలానే కొనసాగితే యువత పూర్తిగా బ్రష్టు పట్టి పోతారని వీళ్లను చూసి మిగిలిన విద్యార్థులు కూడా చెడిపోతారని, చెప్పుకొస్తున్నారు ఇటువంటి వారికి ఎటువంటి రాజకీయ నాయకుడైన, ఏ పెద్దమనిషి అయినా"మావాడు లే" వదిలేయ్ అని ఫోన్లు చేసిన..

ఒత్తిడి చేసిన వారి పైన కూడా ఎఫ్ఐఆర్ ఫైల్ చేయాలంటూ ప్రజలు, తల్లిదండ్రులు, విద్యావేత్తలు, సీనియర్ జర్నలిస్టులు, చెప్పుకొస్తున్నారు.. ఇకనైనా ఇలాంటి వారి పైన కఠిన చర్యలు తీసుకొని ఇలాంటివి ఎక్కడా జరగకుండా పోలీస్ వారు

నియంత్రంచాలని మేధావులు విద్యావంతులు ప్రజలు కోరుతున్నారు

## మహిళల ఫ్రీ బస్సు సౌకర్యం కు అందరూ ప్రత్యేక శ్రద్ధతో పని చేయండి
## మహిళా ఉన్నత అధికారి కె. ధరణి బాయ్



**ఉమ్మడి కడప జిల్లా జన సముద్రం, న్యూస్, జూలై 26**

ఆంధ్రప్రదేశ్ అన్నమయ్య జిల్లా రాజంపేట ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ ట్రాన్స్పోర్ట్ డిపార్ట్మెంట్ రాజంపేట శాఖ ఏ. పి. ఎస్. ఆర్. టి. సి డిపో గ్యారేజ్ మహిళ ఉన్నత అధికారి కె .ధరణి బాయ్, ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి ఆగస్టు 15 నుండి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం ప్రారంభించనున్న విషయం మనందరికీ తెలిసినది అయితే మనము మెరుగైన మెయింటెనెన్స్ సౌకర్యంతో బస్సులను రోడ్డుపైకి పంపించాలని మెరుగైన మెయింటినెన్స్ అందించడం ద్వారా మహిళలు ఉచిత బస్సు ప్రయాణంలో మంచి సౌకర్యం కలిగి ఉండేలా చేయాలని మెరుగైన సౌకర్యం కల్పించుటలో మనందరం సిద్ధంగా ఉన్నామని ఉన్నతాధికారుల ద్వారా ముఖ్యమంత్రికి హామీ ఇస్తున్నామని మన యొక్క హామీని తూచా తప్పక పాటిస్తూ ప్రతి ఒక్క ఉద్యోగి మెయింటినెన్స్ నందు మెరుగైన మెయింటినెన్స్ అందించడంలో పూర్తిగా సహకరించాలని ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ ట్రాన్స్పోర్ట్ డిపార్ట్మెంట్ రాజంపేట ఏపీఎస్ఆర్టీసీ రాజంపేట డిపో గ్యారేజ్ మహిళా ఉన్నత అధికారి ధరణి బాయ్ క్రింది స్థాయి ఉద్యోగులకు మెరుగైన సూచనలు అందించారు మెయింటినెన్స్ నందు మంచిగా నాణ్యత లోపం లేకుండా సేవలు అందించిన ప్రతి ఉద్యోగికి ఆగస్టు 15 స్వతంత్ర దినోత్సవంసందర్భంగాప్రశంసించడంజరుగుతుందని ఉద్యోగుల ప్రత్యేక సమావేశంలో తెలిపారు

ఈ సమావేశంలో సూపర్డెంట్ మెకానికల్ చార్జిమెన్ బోయలకుంట్ల. మురళీ మోహన్ రాజు, ఎంప్లాయిస్ యూనియన్ రీజినల్ నాయకులు పాలెం. సుధాకర్, కార్మిక పరిషత్ రీజనల్ నాయకులు పి. నరసింహులు, జోనల్ నేషనల్ మజ్దూర్ యూనియన్ ఎన్. ఎం. యు. నాయకులు, గువ్వల చెరువు భాష, ఎంప్లాయిస్ యూనియన్ గ్యారేజ్ విభాగం నాయకులు రహంతుల్లా, షేక్ షా వల్లి, మెటీరియల్ విభాగం ఎ.డి.సి. బాలాజీ బాబు,అమృతల. రామయ్య, మెకానికల్ విభాగం వెంకటయ్య, టి /ఎం. పెంచలయ్య, కృష్ణారెడ్డి, కె.సి. వీరయ్య, బుడ్డ శ్రీనివాసులు, ఎలక్ట్రికల్ విభాగం నందగోపాల్, అసిస్టెంట్ మెకానికల్ విభాగం వై.సీ. సుబ్బన్న, షా హుస్సేన్, అప్రెంటీషిప్ విభాగం యువత ఎం ఎస్ బి రసూల్, నరసింహ, బాలాజీ, జనార్ధన్,ఈ సమావేశ కార్యక్రమంలో ప్రత్యేకంగా విజిలెన్స్ హెడ్ కానిస్టేబుల్నాగేందర్రెడ్డి, డిపో గ్యారేజ్ ఉద్యోగులు అందరు పాల్గొన్నారు.